జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 7 సంచిక 62 | హైదరాబాద్, మే 18 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

# మనమే అధికారంలోకి వస్తున్నాం..



## 105 స్థానాల్లో...
# గెలుస్తున్నాం..



### కర్నాటక ఎఫెక్ట్ ఉండదు

- తెలంగాణ పరిస్థితులు వేరు
- ఎమ్మెల్యేలు జనం మధ్యే ఉండాలి
- మనకు హ్యాట్రిక్ విజయం పక్కా
- బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్

(వివరాలు 2లో..)

# సీనియారిటీ వైపే మొగ్గు..
## కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య




కర్ణాటక: అందరూ అనుకున్నట్లుగానే ఉత్కంఠ వీడింది. కర్నాకట ముఖ్యమంత్రిని కాంగ్రెస్ అధిష్టానం ఫైనల్ చేసింది. సీనియార్టీకే మొగ్గుచూపింది. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవమే సిద్ధరామయ్యను రెండోసారి సీఎం పగ్గాలు చేపట్టే అవకాశం తెచ్చిపెట్టింది. సిద్ధరామయ్యను రెండోసారి ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడానికి చాలా కారణాలే ఉన్నాయి. సిద్ధరామయ్యకు సమఉజ్జిగా డీకే శివకుమార్ ఉన్నప్పటికీ.. కొన్ని విషయాల్లో డీకే పోల్చితే సిద్ధరామయ్యే సరైన నాయకుడిగా కాంగ్రెస్ పెద్దలకు కనిపించారు. అందుకే కర్నాటక రాజకీయాల దృష్ట్యా.. ప్రస్తుత పరిస్థితుల్లో సిద్ధరామయ్య వైపే మొగ్గుచూపింది అధిష్టానం.కర్నాకట రాష్ట్రంలో అన్ని వర్గాలకు దగ్గరగా ఉంటారని సిద్ధరామయ్యకు మంచి పేరుంది. ముఖ్యంగా ఎన్నికల ముందు సీఎంగా పాపులారిటీ సంపాదించారు. అందుకే సీనియారిటీతోనే ఆయనకు రెండోసారి సీఎం పదవి వరించింది. కర్నాటకలోని అన్ని ప్రాంతాల్లోనూ పట్టున్న నేతగా సిద్ధరామయ్యకు గుర్తింపు ఉంది. అంతేకాదు.. చరిష్మా కలిగిన నాయకుడు కూడా.

సిద్ధరామయ్య.. కురుబ సామాజిక వర్గానికి చెందిన నేత. కురుబ వర్గంలో ఈయన గట్టి పట్టుంది. మొదటి నుంచి పాతతరం ఎమ్మెల్యేల సపోర్ట్ కూడా సిద్ధరామయ్యకే ఉండడం ఆయనకు బాగా కలిసివచ్చింది. గతంలో 2013 నుంచి 2018 వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగారు. కర్నాటక రాష్ట్రానికి ఐదేళ్లు సీఎంగా ఉన్న ముగ్గురిలో సిద్ధరామయ్య ఒకరని చెబుతారు. ఈ మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ మేనిఫెస్టోలోనూ సిద్ధరామయ్య కీలక పాత్ర పోషించారు.కర్నాటక పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ పై ఉన్న ఈడీ వంటి పలు కేసులు సిద్ధరామయ్యకు అడ్వాంటేజ్ గా మారిందనే చెప్పాలి. అహింద వర్గంలో సిద్ధరామయ్య మంచి మాస్ లీడర్. ఇవన్నీ కూడా సిద్ధరామయ్యను రెండోసారి ముఖ్యమంత్రిగా ఎంపిక చేసేందుకు కలిసివచ్చిన అంశాలని చెప్పొచ్చు.

**సిద్ధరామయ్య రాజకీయ ప్రయాణం..**

సిద్ధరామయ్య రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలు చూశారు. ఒకప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థిగా ఉన్నారు. కానీ.. ఇప్పుడు అదే పార్టీలో చేరి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. 75 ఏళ్ల సిద్ధరామయ్యకు రాజకీయాల్లో 45ఏళ్ల అనుభవం ఉంది. 1948 ఆగస్టు 12న మైసూరు జిల్లాలోని సిద్ధరామనహుండిలో సిద్ధరామయ్య జన్మించారు. ఆయనది వ్యసాయకుటుంబం. పదేళ్ళ వయస్సు వచ్చే వరకు సిద్ధరామయ్యకు స్కూలుకు పోలేదని చెబుతారు. పొలం పనుల్లో సాయం చేస్తూ పశువులు కాసేవారంట. ఆ తరువాత ఆయన డిగ్రీ పూర్తి చేసి, మైసూర్ యూనివర్సిటీ నుంచి లా పట్టా తీసుకున్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు..



హైదరాబాద్ :ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు చేసింది ఇంటర్ బోర్డు. ముందుగా 2023, జూన్ 4 నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించింది. అయితే 2023, జూన్ 4న JEE పరీక్షలు ఉండటంతో సప్లిమెంటరీ పరీక్షలను ఇంటర్ బోర్డు రీ షెడ్యూల్ చేసింది. జూన్ 12 నుండి 20 వరకు ఇంటర్ ఫస్ట్ అండ్ సెకండ్ ఈయర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ప్రకటించింది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఎగ్జామ్స్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండ్ ఈయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ఇంటర్ బోర్డు తెలిపింది. అటు ఇప్పటికే ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫీజు గడువును మే 19 వరకు ఇంటర్ బోర్డ్ పొడిగించింది. వాస్తవానికి పరీక్ష ఫీజు గడువు మే 16తో ముగిసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డ్ తెలిపింది. అదే విధంగా రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ దరఖాస్తుకు చివరి తేదీని మే 17 వరకు పొడిగించినట్లుగా పేర్కొంది.

# మణిపూర్ హింసపై ...
## కాంగ్రెస్ నిజనిర్ధారణ బృందం



న్యూఢిల్లీ: మణిపూర్‌లో ఇటీవల పెద్దఎత్తున చెలరేగిన హింసాకాండకు కారణాలు, ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముగ్గురు సభ్యుల నిజనిర్ధారణ బృందాన్ని బుధవారంనాడు ఏర్పాటు చేశారు. హింసకు కారణాలు, అక్కడి పరిస్థితులపై ఈ బృందం అంచనావేసి నివేదికను పార్టీ అధిష్ఠానానికి అందజేస్తుంది. ఈ బృందంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఎంపీ ముకుల్ వాస్నిక్, మాజీ ఎంపీ అజాయ్ కుమార్, పార్టీ ఎమ్మెల్యే సుదీప్ రాయ్ బర్మన్ సభ్యులుగా ఉన్నారు. వీరికి సమన్వయకర్తలుగా మణిపూర్ ఏసీసీసీ ఇన్‌చార్జి, పీసీసీ అధ్యక్షుడు, సీపీఎల్ నేత వ్యవహరిస్తారు.మణిపూర్ కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి ఒక్రమ్ ఇబోబి సింగ్, ఆ పార్టీ సీనియర్ నేతలు మల్లికార్జున్ ఖర్గేను ఢిల్లీలో కలుసుకుని రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిని ఆయనకు నివేదించారు. దీనిపై ఖర్గే ఓ ట్వీట్ చేస్తూ, ఇటీవల మణిపూర్‌లో చెలరేగిన హింసతో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న విషయాన్ని మణిపూర్ కాంగ్రెస్ నేతలు తనకు తెలియజేశారని, వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు పరిశీలకుల బృందాన్ని మణిపూర్‌కు త్వరలోనే పంపుతున్నామని చెప్పారు. మణిపూర్‌లో పరిస్థితులు ఇప్పటికీ ఉద్రిక్తంగానే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితి నెలకొనేందుకు కేంద్రం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు.

**సుప్రీంకోర్టుకు కేంద్రం స్థాయీ నివేదిక**

కాగా, మణిపూర్‌లో పరిస్థితి మెరుగైనట్టు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం బుధవారంనాడు సుప్రీంకోర్టుకు స్థాయీ నివేదికను అందజేశాయి. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు విన్నవించారు. 315 రిలిఫ్ క్యాంపులను జిల్లా పోలీసులు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సహాయక చర్యల కోసం రూ.3 కోట్ల కంటిన్జెన్సీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఇంతవరకూ 46,000 మంది ప్రజలకు సాయం అందించినట్టు మెహతా తెలిపారు.

# ఆరోగ్య తెలంగాణ కోసం బస్తీ దవాఖానాలు
## ఏర్పాటు : మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ : రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చేందుకు ప్రభుత్వం పల్లె, బస్తీ దవాఖానాలు ప్రారంభించిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లాకేంద్రంలోని పద్మనగర్ లో రూ. 21.30 లక్షలతో ఏర్పాటుచేసిన బస్తీ దవాఖానాను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సత్వర వైద్యసహాయాన్ని అందించేందుకు పల్లె, బస్తీ దవాఖానాలను ఏర్పాటుచేసిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అంటేనే భయపడే రోజులుండేవని, ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యం అందుతుందని పేర్కొన్నారు.

ఆహ్వానం
మాస్టర్ కీ TV
Jai B Bhoomi News Channel Limited
CIN NO: U74999TG2018PLC128263
మాస్టర్ కీ టీవీ సమావేశం
20 మే 2023, సాయంత్రం గం. 6.00 ల నుండి గం. 8.30 ల వరకు
అడ్రస్: షోయబుల్లాఖాన్ ఏ సి హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్.
ఎజెండా
బోర్డు డైరెక్టర్లు
డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs
చైర్మన్ మాస్టర్‌కీ టీవీ ఛానెల్
వివరాలకు:
1) T. అరుణ కుమారి - 9154958315, 2) P. సరిత - 7660027683.

## 105 స్థానాల్లో గెలుస్తున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ : రాష్ట్రంలో తిరిగి మనమే అధికారంలోకి వస్తున్నాం.. బీఆర్ఎస్ పార్టీ 95 – 105 స్థానాల్లో గెలువబోతుందని ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ, పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ఏర్పాటైన పదేండ్లలో రాష్ట్రం సాధించిన ప్రగతిని కేసీఆర్ వివరించారు. అనతి కాలంలో దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణ ఎలా నిలిచిందో వివరించారు. జూన్ 2 నుంచి 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలను నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం సాధించుకొని అద్భుత ప్రగతితో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎట్లున్న తెలంగాణ ఎట్లయింది..? అన్న విషయాన్ని ప్రజలకు కండ్లకు కట్టినట్లు వివరించాలి. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు సహా అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు పండుగ వాతావరణంలో నిర్వహించాలి అని కేసీఆర్ సూచించారు. రాష్ట్రంలో తిరిగి మనమే అధికారంలోకి వస్తున్నాం.. ఎవరికీ అనుమానం అక్కర్లేదు. సర్వేలన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయి.. కచ్చితంగా 95 నుంచి 105 స్థానాల్లో గెలుస్తాం. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే ఎక్కువ శాతం సీట్లు. నేను చెప్పినట్లు ఆచరిస్తే ప్రతి ఒక్కరికీ 50 వేల కన్నా అధిక మెజార్టీ వస్తుంది. పేదండ్లలో రాష్ట్రం సాధించిన ప్రగతిని చూసి దేశం తెలంగాణ మోడల్ కావాలని కోరుకుంటుంది. మహారాష్ట్రలోనూ ప్రజలు సైతం మనకు బ్రహ్మరథం పడుతున్నారంటే అందుకు మనం ఆచరించి చూపిన మోడలే అని బాగా గుర్తుంచుకోవాలి. కులం, మతంపై ఏ పార్టీ గెలవదు. అన్ని వర్గాలను సమాన దృష్టితో చూడడమే బీఆర్ఎస్ విజయ రహస్యం అని కేసీఆర్ పేర్కొన్నారు.

# భారత్ జోడో యాత్ర సెకండ్ ఫేజ్



న్యూఢిల్లీ, మే 17, :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర రెండో విడత ప్రారంభించేందుకు కర్ణాటక ఎన్నికల ఫలితాలు మంచి బూస్ట్ ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. భారత్ జోడో యాత్ర రెండో విడత ఉంటుందని ఇంతకు ముందే కాంగ్రెస్ సంకేతాలిచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు రాహుల్ గాంధీ, ఇతర నాయకులు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన దాదాపు 4,000 కిలోమీటర్ల ప్రయాణం తరువాత.. మరో యాత్ర కోసం పార్టీ శ్రేణుల్లో చాలా ఉత్సాహం, శక్తి ఉందని చత్తీస్ ఘడ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశాల సమయంలో చెప్పారు. ఈ సారి ఈస్ట్–టు–వెస్ట్ యాత్ర ఉంటుందని.. బహుశా అరుణాచల్ ప్రదేశ్ లోని పసిఘాట్ నుంచి గుజరాత్ లోని పోర్‌బందర్ వరకు సాగే అవకాశం ఉందని ఫిబ్రవరిలో కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ తెలిపారు. రెండో విడత యాత్ర ఆకృతి భారత్ జోడో యాత్ర తొలి విడతతో పోలిస్తే కొంచెం భిన్నంగా ఉంటుందని చెప్పారు. ఈ మార్గంలో నదులు, ఆరణ్యాలు ఎక్కువగా ఉన్నందున సవాళ్లతో కూడి ఉంటుందని ఆలోచిస్తున్నారు. జూన్ నుండి వర్షాలు, నవంబర్‌లో మళ్ళీ రాష్ట్ర ఎన్నికలు ఉన్న నేపథ్యంలో.. యాత్ర జూన్ కంటే ముందు గానీ, నవంబర్ కంటే ముందు గానీ చేపట్టాలన్న ప్రణాళికలు వేశారు. ఈ యాత్ర.. తొలి విడత కన్నా తక్కువ సమయంలోనే పూర్తయ్యే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ నేతృత్వంలో నెలల పాటు సాగిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నంచి కశ్మీర్ వరకూ చేశారు. అక్కడ సభ నిర్వహించి ఆ యాత్రకు ముగింపు పలికింది కాంగ్రెస్. ఈ జర్నీలో తాను ఎన్నో నేర్చుకున్నట్టు చెప్పారు రాహుల్ గాంధీ చాలా సార్లు చెప్పారు. అంతే కాదు. ఇది గ్రాండ్ సక్సెస్ అయిందనీ వెల్లడించారు. పాదయాత్ర పార్టీ కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహం వచ్చిందని.. . అందుకే మరోసారి ఇలాంటి యాత్ర కొనసాగించాలని భావిస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. భారత్ జోడో యాత్రను తపస్సుతో పోలుస్తున్నారు రాహుల్ గాంధీ. భారత్ జోడో యాత్రలో కర్ణాటకలో తిరిగిన నియోజకవర్గాల్లో ఎక్కువ చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో భారత్ జోడో యాత్ర ఫలితాలు ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ నేతలు నమ్ముతున్నారు. అందుకే అనుకున్న విధంగా రెండో విడత జోడోయాత్ర నిర్వహించాలన్న అభిప్రాయానికి ఎక్కువ మంది వస్తున్నారు. విజయం ఉత్సాహం ...మరోసారి రాహుల్ ను పాదయాత్ర వైపు మళ్లించే అవకాశం ఉంది.

## రెండు ఎమ్మెల్సీలు... భారీగా ఆశవహులు

హైదరాబాద్, మే 17, :బీఆర్ఎస్ పార్టీకి చెందిన గవర్నర్ కోటాలో ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీల పదవీ కాలం ఈ నెల 27తో ముగియనుంది. వీరి స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి అడుగులు వేస్తోంది. మండలిలో ఇప్పటివరకు ఏ కులానికి ప్రాతినిధ్యం లేదు, ఎవరికి ఇస్తే రాబోయే ఎన్నికల్లో ప్లస్ అవుతుంది, ప్రభుత్వంపై విమర్శలు రాకుండా, ఆయా వర్గాలు దూరం కాకుండా ఉండేందుకు ఇప్పటికే పలువురి పేర్లను పరిశీలించినట్లు సమాచారం. ఖాళీ అయ్యే రెండు ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థులు మైనార్టీలే కావడంతో తిరిగి వారినే ఎంపిక చేయాలా? లేకుంటే అదే వర్గానికి చెందిన ఇతరులను ఎంపిక చేయాలా అన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. డి.రాజేశ్వర్ రావు(క్రైస్తవ), ఫరూక్ హుస్సేన్ (ముస్లిం) ఇద్దరూ మైనార్టీకి చెందినవారే. వీరు ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు. వీరికిమూడోసారి అవకాశం కల్పిస్తారా లేదా అనేది పార్టీలో చర్చనీయాంశమైంది. మాజీ ఎమ్మెల్సీ స్వామిగౌడ్, మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ టీఎస్ పీఎస్సీ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి, మాజీ మంత్రి నర్సింహులు, నాయకులు అరికల నర్సారెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులతో పాటు చకిలం అనిల్ కుమార్, చాడ కిషన్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, కర్నె ప్రభాకర్, రాపోలు ఆనంద భాస్కర్, దాసోజు శ్రవణ్ కుమార్ పేర్లను పరిశీలించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన నవీన్ కుమార్, గంగాధర్ గౌడ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి పదవీ కాలం ముగిసింది. తిరిగి నవీన్ కుమార్‌కు గులాబీ బాస్ రెన్యూవల్ చేయగా, దేశపతి శ్రీనివాస్, చల్లా వెంకట్రాంరెడ్డిలకు అవకాశం కల్పించారు. ముగ్గురు ఓసీలే కావడం గమనార్హం. బీసీలకు చెందినవారికి అవకాశం కల్పిస్తారని ప్రచారం జరిగినా కేసీఆర్ మాత్రం మొండిచెయ్యి చూపారు. మండలిలో 40 మంది సభ్యులు ఉన్నా బీసీల్లోని గౌడ కులస్తులకు ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో గంగాధర్ గౌడ్ పేరు బలంగా వినిపిస్తోంది. గత అనుభవం పునరావృతం కాకుండా గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా పాడి కౌశిక్ రెడ్డిని కేబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్‌కు పంపినప్పటికీ ఆమోదించలేదు. కేసులు ఉన్నాయనే సాకుతో మూడునెలలకు పైగా పెండింగ్‌లో పెట్టడంతో తిరిగి ఆయన స్థానంలో మధుసూదనాచారికి అవకాశం కల్పించారు. ఎన్నికలకు ముందు అలాంటివి పునరావృతం కాకుండా కేసీఆర్ అభ్యర్థుల ఎంపికలో పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు.

# సంచార్ సాధితో ... మొబైల్ నేరాలకు చెక్

ముంబై, మే 17, :ఆధార్ కార్డులు వచ్చినప్పటి నుండి ఏ పనికైనా ఆధార్ తప్పనిసరిగా మారిపోయింది. ఈ ఒక్క కార్డు లేకపోతే ఏ పనీ జరగడం లేదు. ఇందులో కొంత వెసులుబాటు ఉన్నా.. సమస్యలు కూడా అన్నే ఉన్నాయి. మన ఆధార్ జిరాక్స్ వేరే వారి చేతికి వెళ్తే మన సమాచారం అంతా వారి చేతుల్లోకి వెళ్లినట్లే. దాంతో సిమ్ కార్డులు తీసుకుని వాటితో ఆన్ లైన్ నేరాలు చేస్తున్న ఘటనలు రోజూ వార్తల్లో వస్తూనే ఉన్నాయి. ఏదైనా నేరం జరిగి పోలీసులు మన ఇంటికి వచ్చే వరకు కూడా మన పేరుపై ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో తెలుసుకోలేని పరిస్థితి. ఈ సమస్యను గుర్తించిన కేంద్ర సర్కారు తాజాగా సంచార్ సాథీ అనే పోర్టల్ ను ప్రారంభించింది. మొబైల్ ఫోన్ల ద్వారా జరిగే నేరాలను అరికట్టడమే ముఖ్య ఉద్దేశంగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ సంచార్ సాథీ పోర్టల్ ను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. తాజాగా ప్రారంభమైన సంచార్ సాథీ పోర్టల్ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నట్లు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అలాగే మొబైల్ ఫోన్ల ద్వారా జరిగే నేరాలను అరికట్టడానికి సంచార్ సాథీ పోర్టల్ ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా ఒకరి పేరుపై ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ మధ్యే తీసుకువచ్చిన సీఈఐఆర్ వెబ్ సైట్ కూడా సంచార్ సాథీ పోర్టల్ లో మొదటి అడుగుగా అభివర్ణించారు కేంద్రమంత్రి. ఫోన్ పోయినప్పుడు ఆ ఫోన్ లోని సమాచారాన్ని ఎవరూ చూడకుండా




దానిని సంచార్ సాథీ పోర్టల్ ద్వారా బ్లాక్ చేయవచ్చని వెల్లడించారు. డిజిటల్ ఐడెంటిటీ కోల్పోకుండా చూడటం ఒక అంశంగా పేర్కొన్నారు. నో యువర్ మొబైల్ అనే రెండో ఫీచర్ గురించి వివరించారు. ఆధార్ కార్డు ఉంటే సిమ్ తీసుకోవడం చాలా సులభం. అయితే ఒకరి పేరుపై ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో.. వాటిని ఎక్కడెక్కడ తీసుకున్నారో సంచార్ సాథీ పోర్టల్ ద్వారా తెలుసుకునే వీలు కల్పించారు. వ్యక్తులకు తెలియకుండా వారి పేరుపై ఉన్న సిమ్ లను ఈ పోర్టల్ ద్వారా తొలగించే అవకాశం ఉంది. ఆధార్ కార్డు నంబరు సాయంతో నకిలీల గురించి తెలుసుకోవచ్చు. దొంగిలించిన ఫోన్ లొకేషన్ కనుక్కోవడంతో పాటు లీగల్ విధానంలో ఒక ఫోన్ ను పని చేయకుండా చేయవచ్చు. ప్రముఖ బ్రాండ్లకు చెందిన ఫోన్లకు డిటోగా ఉండే క్లోన్ ఫోన్లు మార్కెట్లో తక్కువ ధరలోనే అందుబాటులో ఉంటాయి. వీటిని ఒరిజినల్ ఫోన్ గా భ్రమింపజేసే అమ్మే వారు కూడా ఉంటారు. అలాంటి పరిస్థితిలో అది నిజమైనదో కాదో తెలుసుకోవడానికి సంచార్ సాథీ పోర్టల్ ఉపయోగపడుతుంది. ఫోన్ ఐఎంఈఐ నంబరు సాయంతో ఆ ఫోను నిజమైనదా, నకిలీదా సులభంగా తెలుసుకోవచ్చు. ‘87 కోట్ల మొబైల్ ఫోన్లపై కనెక్షన్లను పరిశీలిస్తే.. అందులో 42 లక్షల కనెక్షన్లు నకిలీవిగా తేలింది. అందులో 36 లక్షల కనెక్షన్లను రద్దు చేశాం. మూడు విధాలైన సంస్కరణలతో సంచారా సాథీ పోర్టల్ తీసుకొచ్చాం. భారత టెలికాం సెక్టార్ ను గ్లోబల్ లీడర్ గా చేయడమే మా లక్ష్యం’ అని కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు.

## కొత్త సచివాలయంలో కేబినెట్

హైదరాబాద్, మే 17, :గురువారం నాడు తెలంగాణ మంత్రివర్గం కీలక భేటీ జరుగనుంది. కొత్త సచివాలయంలో మొదటి కేబినెట్ భేటీ జరుగనుంది. . కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయంలో తొలిసారి కేబినెట్ సమావేశం జరగనుంది. 18న మధ్యాహ్నం 3 గంటలకు మంత్రివర్గ సమావేశం ప్రారంభం కానుంది. మంత్రులతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. తాజా రాజకీయ అంశాలపై చర్చించనున్నారు. బుధవారం శాసనసభాపక్షం, గురువారం కేబినెట్ భేటీ వరుసగా జరుపడం వెనుక నిగూఢ రహస్యం ఏంటనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. కేసీఆర్ నయా వ్యూహంలో భాగంగానే ఈ సమావేశాలు ఉన్నాయని అంతా భావిస్తున్నారు. ఈ రెండు సమావేశాల్లో ఏం చర్చిస్తారు? ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది ఉత్కంఠగా మారింది. కర్నాటక ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా రావడం.. బీజేపీ ఓటమిపాలవడం.. తదుపరి ఎన్నికలు జరుగనున్న 5 రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉండటంతో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే కర్నాటకలో ఓటమిపాలైన బీజేపీ.. తెలంగాణలో ఎలాగైనా అధికారం చేపట్టాలని ప్లాన్స్ వేస్తోంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే బడా బడా నేతలు రాష్ట్రానికి వరుసగా వస్తుండగా.. ఇప్పుడు మరికొందరు నేతలను రంగంలోకి దించి.. పూర్తి స్థాయిలో తెలంగాణపై ఫోకస్ పెట్టాలని భావిస్తోంది బీజేపీ అధిష్టానం. ఇలాంటి తరుణంలో జరుగనున్న కీలక భేటీల్లో గులాబీ బాస్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠగా మారింది.

# చిరు ఉద్యోగులపైనే ప్రతాపం...?

హైదరాబాద్, మే 17, : జీహెచ్ఎంసీలో ఉద్యోగులు, కార్మికులకు సంబంధించి వేర్వేరు చట్టాలు అమలవుతున్నాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని రకాల ప్రయోజనాలున్నా పర్మినెంట్ ఉద్యోగులకు వర్తించని బయోమెట్రిక్ విధానం ఎలాంటి జాబ్ సెక్యూరిటీ లేని, చాలీచాలని జీతాలున్న తమకు అమలు చేయటంపై ఔట్‌సోర్స్ ఉద్యోగులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. నెలకు లక్షల్లో జీతాలు, రోజువారీ, నెలసరి మామూళ్లతో చేయాల్సిన పనిని కూడా పక్కనబెట్టి, అవసరమైతే ఆ పని కూడా ఔట్‌సోర్స్ ఉద్యోగులతో చేయించే పర్మినెంట్ ఉద్యోగులకెందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయరంటూ పలు యూనియన్లు ప్రశ్నిస్తున్నాయి. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం పర్మినెంట్, ఔట్‌సోర్స్, కాంట్రాక్టు ప్రాతిపదికన సుమారు 28 వేల పైచిలుకు ఉద్యోగులుండగా, వీరిలో సుమారు 18 వేల 352 మంది శానిటేషన్ సంబంధించిన వర్కర్లున్నారు. మిగిలిన పదివేల మందిలో దాదాపు మూడున్నర వేల మంది పర్మినెంట్ ఉద్యోగులుండగా, మిగిలిన ఆరున్నర వేల మందిలో వెటర్నరీ, ఎంటమాలజీ తదితర విభాగాలకు చెందిన ఔట్‌సోర్స్ కార్మికులున్నారు. మొత్తంలో ఉద్యోగుల్లో దాదాపు సుమారు 24 వేల మంది ఔట్‌సోర్స్ ఉద్యోగులకు విధి నిర్వహణలో పారదర్శకత, సమయపాలన పాటించేలా బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నారు. చాలీచాలని జీతాలు, అపరిమితమైన పని గంటలున్నాయి. పైగా వీరందరికి నెల మొత్తం పని చేసినట్లు విభాగాధిపతి జారీ చేసే సర్టిఫికెట్ సమర్పిస్తేనే జీతాలు చెల్లిస్తున్నారు. సుమారు మూడున్నర వేల మంది పర్మినెంట్ ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయకపోవటంతో వారంతా తమకిష్టమొచ్చినపుడల్లా విధులకు హాజరవుతున్నట్లు ఆరోపణలున్నాయి. వారి పైఅధికారులు ప్రశ్నిస్తే యూనియన్లకు ఫిర్యాదులు చేసి, వారిచే అధికారులను బెదిరిస్తున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. ఉద్యోగుల్లో లక్షల్లో జీతాలు తీసుకుంటున్న వారికి సమయపాలన, విధి నిర్వహణలో పారదర్శకతకు సంబంధించి ఎలాంటి నిబంధనల్లేవు. కానీ రూ.10 వేల నుంచి రూ.25 వేలలోపు జీతాలు తీసుకుంటున్న చిరుద్యోగులపై నిబంధనలను అమలు చేయటం కేవలం అధికారులు తమ ఉనికిని చాటుకునేందుకేనన్న విమర్శలున్నాయి. ప్రస్తుతం మూడున్నర వేలకు పడిపోయిన పర్మినెంట్ ఉద్యోగుల్లో కనీసం సగంమందైనా విధులకు హాజరుకావటం లేదని తెలిసింది. వీరిలో దాదాపు వెయ్యి నుంచి 1500 మంది పర్మినెంట్ ఉద్యోగులు వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి, వారికి సేవ చేస్తున్నామని చెప్పుకుంటూ వారి పనులు వారు చేసుకుపోతున్నారు. ఇక మిగిలిన మరో సగం మందిలో చాలా మంది నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు తమ పై అధికారులకు, సూపర్ వైజర్లకు లంచాలిచ్చి అటెండెన్స్‌లు వేయించుకుని జీతాలు పైసా తగ్గకుండా డ్రా చేసుకుంటున్నట్లు సమాచారం. విధి నిర్వహణలో వారికి సమయపాలన, పారదర్శకత లేకపోవటం వల్లే అడ్డదారిలో జీతాలు అందుతూ, అవినీతి పెరిగిపోతుందని కొందరు అధికారులే బహాటంగా వ్యాఖ్యానిస్తున్నారు. తాము ప్రశ్నిస్తే యూనియన్లతో ఒత్తిళ్లు వస్తున్నాయంటూ వాపోతున్నారు. జీహెచ్ఎంసీలో ఇప్పటికే సుమారు 24 వేల పైచిలుకు ఔట్‌సోర్స్ కార్మికులకు అమలు చేస్తున్న బయోమెట్రిక్ విధానాన్ని మూడున్నర వేల మంది పర్మినెంట్ ఉద్యోగులకు అధికారులెందుకు అమలు చేయటం లేదు? దీని వెనకా రాజకీయం ఏమిటీ? అంటూ పలువురు ఔట్‌సోర్స్ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. వారికి కూడా బయోమెట్రిక్ విధానాన్ని వర్తింపజేస్తే వారి పనితీరులో పారదర్శకత, జవాబుదారితనం పెరుగుతుందన్న వాదనలున్నాయి

# నల్గొండ బరిలో గుత్తా వారసుడు..?

నల్గొండ, మే 17, : ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన... శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన వారసుడు గుత్తా అమిత్ రెడ్డిని రాజకీయాల్లోకి తీసుకొచ్చేందుకు చక్రం తిప్పుతున్నారు. పార్టీ లైన్ దాటకుండా తన కుమారుడు కూడా రేసులో ఉన్నాడనే హింట్ ఇస్తున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గుత్తా అమిత్ రెడ్డిని పోటీలో నిలిపేందుకు పావులు కదుపుతున్నారు. రాజకీయ వ్యూహంలో భాగంగానే ట్రస్ట్ ఏర్పాటు చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, మునుగోడు నియోజకవర్గాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పెద్దల ఆశీర్వాదంతోనే తన కుమారుడి రాజకీయ ఆరంగ్రేటం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నారు. విదేశాల్లో చదువుకున్న గుత్తా అమిత్ రెడ్డి వ్యాపారాల్లో రాణించారు. రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చేందుకు మంచి టైమింగ్ కోసం ఎదురు చూస్తున్నారు. కొన్ని నెలలుగా తన తాత గుత్తా వెంకట్ రెడ్డి పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నల్గొండ, మునుగోడు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ జనాలతో కనెక్ట్ అవుతున్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలను డిస్టర్బ్ చేయకుండా తనపని తాను చేసుకుంటూ సైలెంటుగా నెట్ వర్క్ పెంచుకుంటూ పోతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, మునుగోడు ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఇద్దరిపై సొంతపార్టీలోనే వ్యతిరేకత ఉంది. ఇది గులాబీ బాస్ కేసీఆర్ వరకూ వెళ్లింది. ఇద్దరిని పిలిచి క్లాస్ కూడా పీకినట్టు టాక్ వినిపిస్తోంది. ముఖ్యమంత్రి మందలించినా కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీరులో మాత్రం మార్పు కాదు కదా తమ వ్యవహార శైలితో ఈసారి ఏకంగా ప్రజాభిమానం చెడగొట్టుకున్నారు. భూపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిల తీరుతో అసంతృప్తిగా ఉన్న హైకమాండ్ కూడా గుత్తా అమిత్ రెడ్డిని ఎంకరేజ్ చేస్తున్నట్టు పొలిటికల్ సర్కిళ్లల్లో రూమర్స్ వినిపిస్తున్నాయి. ఎన్నికలకు కొద్దినెలల సమయమే ఉండటం, టికెట్ రేసులో తాను పోటీలో ఉన్నానని చెప్పేందుకు పొలిటికల్ స్ట్రాటజీలతో దూసుకెళ్తున్నారు గుత్తా అమిత్ రెడ్డి. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కు చెందిన ఐప్యాక్ టీం సభ్యులను కూడా రంగంలోకి దించారట. అందుకే ఇటీవల సోషల్ మీడియా యాక్టివిటీతోపాటు గ్రౌండ్ లోనూ యాక్టివ్ అయ్యారు అమిత్ రెడ్డి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో యూత్ కు బాగా కనెక్ట్ అయ్యేందుకు నిరుద్యోగులు–విద్యార్థుల కోసం లక్షలు ఖర్చు చేసి ఉచిత ఆన్ లైన్ కోచింగ్ యాప్ కూడా లాంచ్ చేశారాయన. అటు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పూర్తిగా పబ్లిక్ లోనే ఉంటున్నారు. హైకమాండ్ ఆదేశిస్తే నల్గొండ లేదా మునుగోడు ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు గుత్తా సుఖేందర్ రెడ్డి వారసుడు గ్రౌండ్ ప్రిపరేషన్స్ చేసుకుంటున్నారట.

# ప్రశాంతంగా ముగిసిన సీఎం కప్ ఆటల పోటీలు

## వాలీబాల్ కబడ్డీ ఖో ఖో ఫుట్బాల్ అథ్లెటిక్స్ లలో పోటీలు

## మట్టిలో మాణిక్యాలను గుర్తించడమే లక్ష్యం

## నారాయణపూర్ లో క్రీడల ముగింపు సమావేశంలో ఎంపిడిఓ సత్తయ్య



వికారాబాద్ బ్యూరో 17 మే ప్రజా పాలన : ప్రభుత్వ ఆదేశానుసారం వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలో సీఎం ఆటల పోటీలను ఘనంగా ప్రశాంతంగా నిర్వహించామని వికారాబాద్ ఎంపిడిఓ మల్ల సత్తయ్య అన్నారు. బుధవారం తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలో 16, 17వ తేదీలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమేంటోలను అందజేశామని తెలిపారు. 16వ తేది మంగళవారం కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్ అంశాలలో బాల బాలికలకు పోటీలు నిర్వహించామని స్పష్టం చేశారు. 17వ తేది బుధవారం మున్సిపల్ పరిధిలోని బ్లాక్ గ్రౌండ్లో 100మీటర్లు 400 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, లాంగ్ జంప్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించామని స్పష్టం చేశారు. వికారాబాద్ మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీలలో సిద్దులూరు, పీరంపల్లి, పాతూరు గ్రామాలు మినహా మిగిలిన గ్రామాల నుండి బాలబాలికలు హుషారుగా పాల్గొన్నారు. 18 గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొనేటట్లు చూపిన శ్రద్ధ ప్రశంసనీయమని కొనియాడారు. 18 గ్రామాల నుండి సుమారు 1100 మంది క్రీడాకారులు పాల్గొనేటట్లు ప్రోత్సహించిన సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు మరొక్క మారు అభివందనాలు. బహుమతులు గెలవడమే ముఖ్యం కాదు. వివిధ క్రీడల్లో పాల్గొనడమే అతి ముఖ్యమైన విషయం అని గుర్తు చేశారు. ప్రయత్నం అనే తల్లికి గెలుపు, ఓటమి రెండు తన బిడ్డల్లాంటివని చలోక్తి విసిరారు. వివిధ పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బృంద జట్లకు బహుమతులు మెమెంటోలు ధృవ పత్రాలు అందజేశామని వివరించారు. ఖో ఖో పురుషుల విభాగంలో ప్రథమ బహుమతి వికారాబాద్ మునిసిపాలిటీ ద్వితీయ బహుమతి పీలారం. స్త్రీల విభాగంలో ప్రథమ వికారాబాద్ మునిసిపాలిటీ, ద్వితీయ మదన్ పల్లి. కబడ్డి పురుషుల విభాగంలో ప్రథమ వికారాబాద్ మునిసిపాలిటీ, ద్వితీయ గోధంగూడ. స్త్రీలు ప్రథమ వికారాబాద్ మునిసిపాలిటీ, ద్వితీయ గొట్టిముక్కల. వాలీబాల్ పురుషులు ప్రథమ వికారాబాద్ మునిసిపాలిటీ, ద్వితీయ అత్వెల్లి. స్త్రీలు ప్రథమ మదన్ పల్లి, ద్వితీయ వికారాబాద్ మునిసిపాలిటీ. ఫుట్బాల్ పురుషులు వికారాబాద్ మునిసిపాలిటీ. అథ్లెటీక్స్ లో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు.

## విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు





బోనకల్, మే 17 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న సీఎం కప్పు క్రీడలు బుధవారానికి విజయవంతంగా ముగిశాయి. నిర్వహించిన ఈ క్రీడలను మూడు రోజులపాటు ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, గ్రామ సర్పంచ్ లు కలిసి ఉత్సాహపూరితంగా నడిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ టోర్నమెంట్ లు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఈ టోర్నమెంట్ లను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దీనిలో భాగంగా మే 15వ తారీకు నుండి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల, మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న క్రీడామైదానంలో సీఎం కప్ టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు. గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, షీల్డ్ లను బహుకరించారు. ఈ సీఎం కప్పు మండల స్థాయి క్రీడలలో గెలుపొందిన జట్లు జిల్లా కేంద్రంలో జరిగే టోర్నమెంటులో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బుడేపూడి వేణుమాధవ్, తాసిల్దార్ సంగ్ శ్వేత, ఎం పి ఓ వ్యాకరణ సుబ్రహ్మణ్య శాస్త్రి, ఎంఈఓ ఇందిరా జ్యోతి, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, పీఈటీలు, క్రీడాకారులు,అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు స్టే ఉన్నా రెవెన్యూ అధికారులతో తప్పని తిప్పలు : సయ్యద్ ఖాజం హుస్సేన్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):కోర్టు తమకు చెందిన స్థలం పై స్టే ఆర్డర్ ఇచ్చినా కూడా రెవిన్యూ అధికారులు తమను ఖాళీ చేయాలని భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గచ్చిబౌలి కి చెందిన సయ్యద్ ఖాజం హుస్సేన్. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 42 గచ్చిబౌలి జానారెడ్డి హిల్స్ లోని 100 గజాల స్థలం లో తాను ఒక పాన్ షాపు, హెూటల్ నడుపుకుంటూ గత కొన్ని సంవత్సరాలనుండి జీవనం సాగిస్తున్నానని, ప్రభుత్వం తెచ్చిన జి ఒ నెంబర్ 58 ప్రకారం ఆ స్థలాన్ని రెగ్యులరైజ్ చేసుకోవడానికి దరఖాస్తు కూడా చేశానని, ఐతే ఇప్పుడు అదే స్థలం ప్రభుత్వ స్థలం అంటూ అధికారులు వేధించగా కోర్టు ను సంప్రదించానని, కోర్టు సదరు స్థలం పై స్టే విధించినా అధికారులు కోర్టు ధిక్కరణ చేస్తూ స్థలాన్ని ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారన్నారు. న్యాయస్థానం తుది తీర్పు వచ్చేవరకు అధికారులు వేధించకుండా చూడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ రాసిన లేఖలో విజ్ఞప్తి చేసినట్టు ఆయన తెలిపారు. న్యాయస్థానం ఎలాంటి తీర్పు ఇచ్చినా శిరసా వహిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు మహమ్మద్ గౌస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

**జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జూకారెడ్డి**



వికారాబాద్ బ్యూరో 17 మే ప్రజాపాలన : రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జూకారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మకు జిల్లా రేషన్ డీలర్లు గౌరవ వేతనం ప్రకటించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జూకా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘము పిలుపు మేరకు... వికారాబాద్ జిల్లా సంఘము ఆధ్వర్యంలో బుధవారం... జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి... రాష్ట్ర ప్రభుత్వం తమ డీలర్ల కు గౌరవ వేతనం ప్రకటించాలని కోరారు. అరకొర చాలీ చాలని...క్వింటాలుకు 70 రూపాయలు చొప్పున ఇచ్చే కమిషన్... దుకాణం కిరాయికి కరంట్ బిల్లులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ వ్యవస్థ లో సంవత్సరాలనుండి.. దుమ్ము ధూళి లో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఆరోగ్య భీమా కల్పించాలి.. అర్థరైజెషన్ ( లైసెన్సు ) 2 సంవత్సరాలకు ఒకసారి రెన్యూల్ చేయాల్సినది కాకుండా.. శాశ్వతంగా ఒక సారి పర్మినెంట్ లైసెన్సు ఇవ్వాలి.. ఖాళీ గన్ని సంచుల ధర 30 రూపాయలకు పెంచాలి.. కారుణ్య నియామకాలు వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలి. ఎంఎల్ఎస్ గోదాం ల వద్ద ఎలక్ట్రాన్ కాంట తూకం వేసి డీలర్ కు సరఫరా చేయాలి. డీలర్ చనిపోతే దహన సంస్కారాలకు 50 వేల రూపాయలు ఇచ్చి అట్టి కుటుంబాన్ని ఆదుకోవాలి

## దొరికిన 3 తులాల బంగారు నగలను పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్న స్థానిక యువకులు

**యువకులను అభినందించి, శాలువాతో సన్మానించిన ఎస్సై సతీష్**



కోరుట్ల, మే 17 ( ప్రజాపాలన ప్రతినిధి ): కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు లో ఉన్న మణికంఠ వినోద్ ఫోటో స్టూడియో లో పనిచేసే ఎల్ల సాయి, ధామ రాకేష్ లకు సమీపంలోని పాత ఆనంద్ షాపింగ్ వద్ద బుధవారం ఉదయం గులాబి రంగు పర్సు దొరకక దాంట్లో రెండు తులాల నక్లెస్, ఒక తులం బిస్కెట్ బంగారం, వెయ్యి రూపాయలు ఉన్నాయి. ఎవరో పర్సును పోగొట్టుకొని ఉంటారని పర్సును సంబంధీకులకు అప్పగించాలని భావించి తమ ఫోటో స్టూడియో యజమాని చలిగంటి వినోద్ కు విషయం చెప్పగా, ఆయన కోరుట్ల ఎస్ఐ సతీష్ కు సమాచారం ఇచ్చారు. అనంతరం పాత ఆనంద్ షాపింగ్ మాల్ వద్ద ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి పర్స్ పోగొట్టుకున్న మెట్పల్లి పట్టణానికి చెందిన సంబంధిత వ్యక్తులను గుర్తించి వారికి ఎస్ఐ సతీష్ సమాచారం ఇచ్చారు. ఈ సమాచారంతో ధనలక్ష్మి కోరుట్ల పోలీస్ స్టేషన్కు వచ్చి ఎస్ఐ ని కలవగా ఆధారాలు పరిశీలించి పర్స్ అప్పగించారు. అనంతరం ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ, తమకు దొరికిన పర్సును బంగారాన్ని నిజాయితీగా వాటి యజమానులకు అందజేయాలని ఆలోచించి తమను సంప్రదించిన ఎల్ల సాయి, దామ రాకేష్ లను అభినందించారు.మఅనంతరం శాలువాతో సన్మానించారు.యువత సమాజంలో మంచి పనులు చేయడంలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, పాత్రికేయులు చలిగంటి వినోద్, గోరు మంతుల నారాయణ పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**పాల్గొననున్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**




బోనకల్ మే 17 ప్రజా పాలన ప్రతినిధి: ది19-05-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, సెల్స్ అధ్యక్షులు, అన్ని గ్రామాల, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు అన్నారు. ఈ సమావేశానికి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. కావున పైన ఉదాహరించిన సభ్యులందరూ సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు.

## తెలంగాణలో డా.బి.ఆర్.అంబేద్కర్ భారీ విగ్రహా ఏర్పాటు,సచివాలయంకు పేరు పెట్టడాన్ని స్వాగతిస్తూ సిఎం కేసీఆర్ కి పాలాభిషేకం



కోరుట్ల, మే 17 (ప్రజాపాలన ప్రతినిధి): భారత రత్న, ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహం ఏర్పాటు, నూతన సచివాలయనికి డా.బి.ఆర్. అంబెడ్కర్ పేరు పెట్టినందుకు కృతజ్ఞతగా బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, సి ఎం కేసీఆర్ ఫోటోకు టి. ఏ.యై,ఎస్ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్ బాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పేట భాస్కర్ మాట్లాడుతూ దళిత బహుజన అనగారిన వర్గాల ఆశయాలను ముందుకు తీసుకవెళ్లడంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను స్వాగతీస్తున్నామని అందుకనే పాలాభిషేకం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి,టిఎవైఎస్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కోడిపెల్లి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, ఉపాధ్యక్షులు ఎస్ రాజయ్య మేడిపల్లి అధ్యక్షులు కుందారాపు బాలరాజు, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు మారంపల్లి అంజీ, బుగ్గారం నాయకులు నక్క గంగారాం, నక్క జితేందర్, మ్యాదాసు రాజన్న, కాశీరాం, కోరుట్ల మండల, పట్టణ అధ్యక్షులు జాగర్ల రాజయ్య, శనిగారపు రాజేష్, రాయికల్ అధ్యక్షులు బొమ్మేన ప్రకాష్,,మల్లాపూర్ అధ్యక్షులు పెద్దిరెడ్డి లక్ష్మణ్,సారంగపూర్ అధ్యక్షులు మ్యాకల శేఖర్,కొడిమ్యాల అధ్యక్షులు కొత్తూరు స్వామి, రమేష్ నాయకులు చిత్తరి ప్రభాకర్, సిద్ది బాలరాజు, పోశమల్లు దుమాల గంగాధర్, ఎడ్ల లక్ష్మీ , గంగారాం, పాల్గొన్నారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 18, మే 2023

## పరిశ్రమల ప్రమాదాలకు అంతమెప్పుడు ?

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పరిశ్రమాధిపతులకు ప్రభుత్వాలు పలు మినహాయింపులు, రాయితీలు ఇచ్చాయి. దాంతో పరిశ్రమలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, లోపాలను గుర్తించి, వాటిని సరిచేయించే సమున్నత ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థ నిర్వీర్యమైంది. అందుకే పరిశ్రమల్లో ప్రమాదాలు పెరుగుతున్నాయి. కార్మిక భద్రత, ప్రమాణాలు పాటించడానికి, ప్రమాద సమయంలో కార్మికులు చనిపోకుండా బయటపడే పరికరాలు సరఫరా చేయడానికి యాజమాన్యాలు ముందుకు రావడంలేదు. చట్టపరంగా పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన యాజమాన్యాలు, వాటిని ఖర్చుగా చూస్తున్నాయి. తమ లాభాల శాతం తగ్గిపోతున్నట్లుగా భావిస్తున్నాయి. పరిశ్రమకు విస్తృతార్థం వుంది. ఓ పరిశ్రమ ఉత్పత్తి ప్రక్రియ మానవుని శ్రమపై ఆధారపడినట్లే, ఓ పరిశ్రమ ఏర్పాటులో మానవుని త్యాగాలు ఎన్నో వున్నాయి. ఎంతోమంది రైతులు తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను కోల్పోతారు. కొన్నేళ్ల నుంచి కలిసిమెలిసి బతికే మనుషులు నిర్వాసితులై చెల్లాచెదురవుతారు. వ్యవసాయాధారిత చేతివృత్తుల కుటుంబాల జీవనోపాధి దెబ్బ తింటోంది. ఎన్నో కుటుంబాలు, ఎంతో మంది జీవితాలు శిథిలమైతే తప్ప, నష్టాన్ని చవిచూస్తే తప్ప పారిశ్రామిక ప్రగతికి పునాదులు పడవు. పారిశ్రామికోత్పత్తి ప్రక్రియ జరగడానికి ముందు, తరువాత మనిషి త్యాగం, శ్రమ వుందన్న విషయం పెట్టుబడిదారీ వ్యవస్థ ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది. లాభం కోసం అమానవీయ అంశాలను ముందుకు తెచ్చి మానవీయ విలువలను, శ్రమను, మనిషి ప్రాణాలను అప్రధానమైనవిగా భావిస్తోంది. ఈ చులకన, హేయమైన భావనలో నుంచి మనిషిని మనిషిగా చూడ్డం, గౌరవించడం, ప్రేమించడం అనే నైతికత నశించి... తానెదగడానికి, లాభాలు పోగేసుకోవడానికి ఎంతటి నీచానికైనా దిగజారుతున్న పరిస్థితులను తరచూ చూస్తున్నాం. చట్టపరమైన ఉల్లంఘనలు, యాజమాన్య నిర్లక్ష్యమే పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు పోవడానికి, గాయాలపాలు కావడానికి దారితీస్తున్నదన్న వాస్తవాన్ని అర్థంచేసుకోవాలి. పారిశ్రామికాభివృద్ధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమాధి పతులకు కల్పిస్తున్న వెసులుబాట్లు ప్రమాదాలు పెరగడానికి ఒక హేతువుగా మారాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పరిశ్రమాధిపతులకు ప్రభుత్వాలు పలు మినహాయింపులు, రాయితీలు ఇచ్చాయి. దాంతో పరిశ్రమలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, లోపాలను గుర్తించి, వాటిని సరిచేయించే సమున్నత ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థ నిర్వీర్యమైంది. అందుకే పరిశ్రమల్లో ప్రమాదాలు పెరుగుతున్నాయి. కార్మిక భద్రత, ప్రమాణాలు పాటించడానికి, ప్రమాద సమయంలో కార్మికులు చనిపోకుండా బయటపడే పరికరాలు సరఫరా చేయడానికి యాజమాన్యాలు ముందుకు రావడంలేదు. చట్టపరంగా పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన యాజమాన్యాలు, వాటిని ఖర్చుగా చూస్తున్నాయి. తమ లాభాల శాతం తగ్గిపోతున్నట్లుగా భావిస్తున్నాయి. తమ లాభాలకు మూలం కార్మికుల శ్రమన్న వాస్తవాన్ని గ్రహించ నిరాకరిస్తున్నాయి. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఐదేళ్లలో జరిగిన 119 ప్రమాదాల్లో 120 మంది కార్మికులు చనిపోయారు. 68 మంది గాయపడ్డారు. గతేడాది 24 కంపెనీల్లో జరిగిన ప్రమాదాల్లో 20 మంది మృతి చెందారు. 18 మంది వికలాంగులయ్యారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల తీవ్రతకు ఇవి అద్దం పడుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మృతిచెందిన కార్మిక కుటుంబాలకు పరిహారం చెల్లించే ఒక పద్ధతిని యాజమాన్యాలు అనుసరిస్తున్నాయి గానీ పరిశ్రమల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. ఖర్చు చేయడానికి ఇష్టపడ్డంలేదు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు యాజమాన్యాలు విలువ ఇవ్వడంలేదు. విశాఖనగరంలో 2020 మే 7న ఎల్.జి పాలిమర్స్‌లో జరిగిన ప్రమాదంలో 15 మంది మరణించారు. దక్షిణ కొరియాకు చెందిన బహుళజాతి సంస్థ ఎల్.జి పాలిమర్స్ యాజమాన్యం నుంచి మృతుల కుటుంబానికి కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియో ఇప్పించింది. ఎంత డబ్బు ఇచ్చినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల బాధలు తీరవు. కుటుంబాలకు పెద్దదిక్కుగా వున్న వారు, విద్యార్థులు, ప్రమాదం నుంచి తప్పించుకోలేక ఊపిరాడక చనిపోయిన వృద్ధులు ఇలా వివిధ వయస్సుల వారు చనిపోయారు. ఈ మరణాలకు, అనేక మంది అస్వస్థతకు గురై ఆస్పత్రులపాలై ఆరోగ్యాలు కోల్పోవడానికి కారణమైన యాజమాన్యంపై చర్యల్లేవు. మనిషి తలకు విలువ కట్టే ఈ వ్యవస్థలో బహుశా ఇంతకంటే మెరుగైన, ప్రగతిదాయక ఆలోచనలు పరిశ్రమాధిపతుల బుర్రల్లో మొలకెత్తుతాయని ఆశించలేము. పరిశ్రమ అనగానే డబ్బులు పోగు చేసుకొనే యంత్రాంగంగా యాజమాన్యం భావించినంత కాలం మనిషి శ్రమకు, ప్రాణాలకు విలువ వుండదు. ప్రమాదాలు ఎల్.జి పాలిమర్స్, పరవాడ ఫార్మా కంపెనీల్లోనూ, అచ్యుతాపురం సెజ్ లోని పరిశ్రమలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని రసాయన, మందుల పరిశ్రమల్లోనూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్‌పిసిఎల్‌లో జరిగిన ప్రమాదంలో 12 మంది, స్టీల్‌ప్లాంట్ లోని ఎస్ఎంఎస్2 లోని ఆక్సిజన్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో 12 మంది చనిపోయారు. ప్రమాదం ఏ పరిశ్రమలో ఎప్పుడు జరిగినా కార్మికులు చనిపోతూనే వున్నారు. ఈ చావులకు కారణం యాజమాన్యాల నిర్లక్ష్యమేనని ప్రమాదనంతరం జరిగిన నివేదికల్లో బట్టబయలవుతున్నాయి. పరిశ్రమలో భద్రత, కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వడంలో చూపుతున్న అలసత్వాన్ని నివేదికలు ఎత్తిచూపుతున్నాయి. అయినా పరిశ్రమాధిపతుల వైఖరిలో మార్పు రావడంలేదు. భద్రతను పట్టించుకోవడంలేదు. పైగా ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులపై నెపం నెట్టి తప్పించుకొనే ప్రయత్నాలు యాజమాన్యాలు చేస్తున్నాయి. తన నిర్లక్ష్యం వల్ల జరిగిన ప్రమాదానికి కార్మికులు చనిపోయారన్న అసలు విషయాన్ని దాచిపెట్టి, చనిపోయిన కార్మిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియో చెల్లించడాన్ని గొప్ప ఉదారతగా యాజమాన్యాలు ప్రచారం చేసుకుంటున్నాయి. నాణ్యమైన రియాక్టర్లు ఏర్పాటు చేయడంలేదు. ప్రమాదం జరిగినప్పుడు కార్మికులు ప్రమాద స్థలం నుంచి తప్పించుకొని పారిపోయి ప్రాణాలు కాపాడుకొనేందుకు అనువైన వాతావరణాన్ని పని ప్రదేశంలో యాజమాన్యాలు కల్పించడంలేదు. పరిశ్రమలో ప్రమాదం ముందుగానే గుర్తించి హెచ్చరించే ఆధునిక అలారం వ్యవస్థ లేదు. ఫైర్ సిస్టమ్ సరిగా లేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా పటిష్టమైన నియంత్రణ వ్యవస్థ లేదు. పరిశ్రమల్లో అంతర్గత ప్రమాదాలకు ఇవి కారణమౌతుండగా, పర్యావరణ సమస్యలతో పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే వరకు సమీప ప్రాంత ప్రజలను సొంత మనుషుల్లా చూసు కుంటామని చెప్పిన యాజమాన్యాలు, హామీ ఇచ్చిన ప్రభుత్వాలు తరువాత ఆ ప్రజల బాధలు వినడంలేదు. పరవాడ ఫార్మా సిటీకి ఆనుకొనివున్న తాడిని తరలిస్తామని ఎన్నికల హామీ ఇవ్వడం తప్ప తరలించి వారి బాగోగులను పట్టించుకోవడంలేదు. కంపెనీల వల్ల కలుషితమైన భూగర్భ జలాలను తాగలేక... పరవాడ, లంకెలపాలెం నుంచి వాటర్ క్యాన్లు కొనుక్కోవాల్సిన దుస్థితి తాడి వాసులకు ఏర్పడింది.

## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుకు కారణమెవరు..?

# బీజేపీ నా ..? మోడీనా..?



క్రీ.పూ 500 సంవత్సరాల క్రితమే ఏథెన్స్ లో సాధారణ ప్రజలను తమ మాటలతో మెప్పించడం, ఏది చెబితే సంతోష పడతారో, ఎలాగ చప్పట్లు కొడతారో తెలుసు కొని ఉపన్యాసాలతో, మైమరపించే ప్రసంగాలతో ప్రజలను ఒప్పించే రాజకీయ పఠిమగల వారు కొంత కాలం అధికార భోగాలు అనుభవించారు. వీరి వల్ల ప్రజాస్వామ్యం – ధనిక స్వామ్యం గా మారి పోయింది. భారత్ లో ముఠా స్వామ్యం గా మారిపోయిన ప్రజాస్వామ్యాన్ని చూస్తుంటే నాటి ఏథెన్స్ రాజ కీయాలు నేడు భారత ఉపఖండంలో కి ప్రవేశించాయా..? అనే అనుమానం కలు గుతున్నది. తాజాగా కర్ణాటక లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనేక పాఠాలు మన ముందుకొచ్చాయి. బంతి పూలతో నిండా పరుచుకున్న ఎల్లో కార్పెట్ లా మారిన బెంగుళూరు రహదారులలో రోడ్ షోలతో ప్రజలని మంత్ర ముగ్ధుల్ని చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్ టి సి బస్సులు, మెట్రో రైళ్లు, టీ కొట్లు సాధారణ సభలల్లో ప్రసంగించిన రాహుల్ గాంధీ, సర్వేలకందని తీర్పునిచ్చిన కన్నడ ప్రజల రాజకీయ చైతన్యం ఆశ్చర్యానికి గురి చేసింది. 224 అసెంబ్లీ స్థానాలు గల కర్ణాటకలో 136 స్థానాలలో కాంగ్రెస్, అందులో సగం కంటే తక్కువ 65 బిజెపి, గతం కంటే తక్కువ గా JD (S) 22 దక్కించుకున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ చేసిన కృషి కంటే బీజేపీ చేసిన తప్పిదాలే కాంగ్రెస్ కు కలిసొచ్చింది . బీజేపీ భుజానికెత్తుకున్న హిందుత్వ అజెండా హిందూ మతానికి ఏమి చేసిందో తెలియదు గానీ మైనారిటీల మీద హింసను బాగా తీవ్రం చేసింది. ముక్కోటి దేవుళ్లను పూజించే హిందువులకు, యేసు, అల్లా , బుద్ధ వంటి వారిని కలుపుకో వడానికి వెనుకాడరు. కానీ మతం ప్రధాన ఎజెండా గా రాజకీయాలు చేయాలనుకున్న బీజేపీ కి కర్ణాటక బెడిసికొట్టింది. ముస్లిం లకు వ్యతిరేకంగా హిజాబ్, హలాల్, అజాన్ ల మీద తీసుకున్న నిర్ణయాలు దేశమంతటా చర్చకు దారి తీసింది. ఈ మత కల్లోలం వల్ల హర్ష అనే భజరంగ్ దళ్ కార్య కర్త కాలి బూడిదై పోవడం ప్రజలందరికీ బాధను కలిగించింది. బసవరాజు బొమ్మై నిర్ణయాల వల్ల అనేక మంది ముస్లిం యువతులు పాఠశాల, కళా శాల విద్యకు దూరమయ్యారు. అనేక చర్చిలు, మసీదుల మీద కాషాయ జెండాలు ఎగరేయడం, గణేష్ ఉత్సవాలు, హనుమాన్ జయంతుల సందర్భంగా చేసిన అలజడులు సమాజం హర్షించలేకపోయింది. మత స్వేచ్ఛ రక్షణ పేరిట 2021 డిసెంబర్ లో తీసుకొచ్చిన చట్టం క్రైస్తవుల మీద హింసను చెలరేపి అభద్రతకు దారి తీసింది. అధిక సంఖ్యలో క్రైస్తవంలో వున్న దళిత సమాజానికి ఈ చట్టం అవరోధంగా మారింది. కొన్ని చోట్ల క్రీస్తు, మేరీ మాత స్థూపాలు, చర్చిలను కూల గొట్టటం వంటి మైనారిటీ మత వ్యతిరేక విధానాలను ఏ ఒక్కరు కూడా సమర్థించలేదు. ముస్లింల కోసం వున్న 4 శాతం రిజర్వేషన్లు తొలగించడం ముస్లిములకు కనీస జీవన విధానం లేకుండా చేయడమే. లింగాయత్ లకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే అది ముస్లింలకు తొలగించాల్సిన అవసరం లేదని లింగాయతులు కూడా పెదవి విరిచిన సందర్భాలు వున్నాయి. మదర్ ఆఫ్ డెమోక్రసీ యని పార్లమెంటులో ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ నుండి రాజ్య సభలో గానీ, లోక్ సభ లో గానీ ఒక్క ముస్లిం అభ్యర్థి కూడా లేరు, అదే సూత్రాన్ని కర్ణాటకలో అమలు చేశారు, ఒక్క అసెంబ్లీ సీటు కూడా ముస్లిం లకు కేటాయించలేదు. కాంగ్రెస్ 6 మంది ని గెలిపించుకున్నది. బీజేపీ లో ఒక్క st mla కూడా లేరు. మెజారిటీ దళితులు బీజేపీ కి ఓటు వేయలేదని సర్వేలు వెల్లడించాయి . బీజేపీ తీసుకొచ్చిన మైనారిటీ అణచివేత విధానాలను మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, శివకుమార్ , అనేకమంది ప్రజాస్వామ్య వాదులు, చరిత్రకారులు రామచంద్ర గుహ వంటి వారు సోఫిస్ట్, ఫాసిస్ట్ విధానాలను బహిరంగంగా నే వ్యతిరేకించారు. బీజేపీ కీలక నేత, మాజీ ముఖ్య మంత్రి యెడ్యూరప్ప, జగదీష్ షెట్టర్ వంటి సీనియర్ నేతలు మైనారిటీ వ్యతిరేక విధానాలను తప్పు పట్టారు.బీజేపీ కి వెన్ను దన్ను గా పెద్ద దిక్కుగా నిలబడిన యెడ్యూరప్పకు సముచిత స్థానం కల్పించక పోగా అత్యంత బలహీనుడైన బసవరాజు బొమ్మై కి పార్టీ పగ్గాలు అందించడం కూడా పార్టీకి తక్కువ నష్టమేమి చెయ్యలేదు. మాజీ ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై తో సహా స్థానికులకెవరికీ ప్రాధాన్యత నివ్వలేదు. అంతా నరేంద్ర మోడీనే, కొన్ని సభలల్లో మోడీ మాత్రమే కనబడే వారు. ప్రసంగాలు, విమర్శలు మినహా ప్రజల విషయాలు మాట్లాడే వారు కాదు. రామరాజ్యం స్థాపిస్తామని చెప్పిన మోడీ, చివరి సమయంలో మాట మార్చి జై భజరంగి భలి అనే నినాదం అందుకున్నారు. రామ రాజ్యమా ? భజరంగి రాజ్యమా ? తేల్చుకోలేక ప్రజలు అయోమయం లో పడ్డారు. ఉల్లిపాయలు – ఆలు గడ్డలు ప్రభుత్వాన్ని కూల్చిన సందర్భాలు దేశంలో చూసాం. ఇప్పుడు కూడా పెరిగిపోయిన పెట్రోలు ధరలు, గ్యాస్ మంటలు కూడా కొంత ప్రభావం చూపించాయి. ఇకపోతే పప్పు ముద్ర వేయబడి ఎగతాళికి గురైన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర అనంతరం చేసిన ప్రసంగాలలో అదానీ, అంశం తో పాటు కర్ణాటకలో బయటపడిన 40 శాతం లంచం, ఉద్యోగాల లో జరిగిన అవినీతి కుంభకోణాలు ప్రజలకు వివరించి చెప్పడంలో రాహుల్ గాంధీ సఫలమ య్యారు. ఇకపోతే, టిప్పు సుల్తాన్ మీద చేసిన తప్పుడు ప్రచారం, చరిత్ర వక్రీకర ణలు, ఒక వర్గాన్ని కించ పరుస్తూ చేసిన విద్వేష పూరిత ప్రసంగాలను కన్నడ ప్రజ లు ఆమోదించలేదు. బెంగుళూరు తో పాటు ముంబై కర్ణాటక, ఆంధ్ర కర్ణాటక, తమిళ కర్ణాటకలలో అధికంగా కాంగ్రెస్ గెలుచుకుంది. అంటే బీజేపీ కి తెలుగు, తమిళ, మరాఠీ లలో ఏమాత్రం అవకాశం ఇయ్యబోమనిచెప్పిన భావన స్పష్టంగా కనిపిస్తున్నది. భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేడ్కర్, సాంఘిక విప్లవ కారులు, సంఘ సంస్కర్తలు జ్యోతి రావు పూలే, పెరియార్ ల జీవిత చరిత్రలు పాఠ్య పుస్తకాలనుండి తొలగించడం, స్వాతంత్ర్య సమర యోధులు గాంధీ మీద దేశ ద్రోహి ముద్ర వేయడం, గాంధీ హంతకులు గాడ్సే ని కీర్తించి గాంధీని అవమానించడం భారత్ హిందుత్వ దేశం చెయ్యాలనుకున్న ఆర్ ఎస్ ఎస్ మత తత్వ సంస్థ అధినేత సావర్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రవేశ పెట్టారు. వంటి తప్పుడు చర్యలు బీజేపీ మీద వ్యతిరేకత పెరగడానికి కారణమయ్యింది. గత ఐదేళ్లలో ఇవ్వని ఉద్యోగాలు ఎన్నికల సందర్భంగా ప్రతి సంవత్సరం పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన నరేంద్రమోడీ వాగ్దానం ఓటరును నమ్మించలేక పోయింది. బీజేపీ రెండవ సారి అధికార పీఠమెక్కిన తరువాత మొదలైన బుల్డోజర్– డబుల్ ఇంజిన్ నినాదం ప్రతికూల ప్రభావం చూపింది. సెక్యులర్ భారత్ లో విభిన్న కులాలు, బహుళ మతాలు, అనేక భాషలు సంస్కృతులు, సంప్రదాయాలు మనిషి తో విడదీయలేని అనుబంధం ఏర్పడింది. ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే మతం అంటూ భవిష్యత్తులో జనం మీద రుద్దబోతున్న ఉత్తరాది భాషలు సంస్కృతి, సంప్రదాయాల బ్లూ ప్రింట్ స్పష్టంగా అర్థమయ్యింది. భారదేశానికి తీసుకోవలసిన నిర్ణయాలన్నీ భారత పార్లమెంటులో కాకుండా గుజరాత్ లో నిర్ణయించి చర్చలేకుండా నే పార్లమెంట్ ఆమోదం పొందడం వంటి విధాన పరమైన అంశాలను దక్షిణాదులు పసిగట్టిన పద్ధతి కర్ణాటక ఎన్నికలు రుజువు చేశాయి. బీజేపీ చేసిన ప్రచార కమిటీలో మహిళలు కనబడలేదు. కాంగ్రెస్ ప్రచారం లో ప్రియాంక గాంధీ చొరవ తీసుకొని మరి ప్రజలతో కరచాలనం చేయడం, నమ్మకంగా మాట్లాడడం అప్పుడప్పుడు సోనియా గాంధీ సభలల్లో ప్రసంగించడం కూడా జరిగింది. ఎన్నికలంటే ఏక నాయకత్వం, నిరంకుశత్వపోకడలకు ప్రజా స్వామ్యం లో చోటు ఉండదని నిగ్గుతేల్చబడింది. గత ఐదు సంవత్సరాలలో చెప్పడానికి చేసిందేమి లేక ఔటర్ రింగ్ రోడ్లు, వన్దే భారత్ రైళ్లను ప్రచారం జరిగింది, వివిధ రకాల పన్నులతో ఖాళీ అయిపోతున్న జేబులకు నింపే అవకాశాలు లేకపోవడం, ఉపాధి అవకాశాలు కొత్తగా రాలేదు గానీ, ఏడున్నర లక్షల కోట్ల కంపెనీలు మూత బడ్డాయని ఆర్థిక మంత్రి ఘనంగా పార్లమెంటులో ప్రకటించింది. హిందుత్వ వాదం అనే సెంటిమెంటు కింద ఎన్ని కథలు చెప్పిన వింటారని రోజులకు నూకలు చెల్లినట్టు కర్ణాటక ఎన్నికలు నిరూపించాయి. కొత్తగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సీసాలో పాత సారా పోస్తుందా.. లేక ప్రజాస్వామ్యాన్ని, నిలబెడుతుందా. వేచి చూడాలి.



**పులుగుజ్జు సురేష్**
**సామాజిక విశ్లేషకులు**
**7093481626**

## మా 'క్వియర్' పిల్లలకూ సమాన హక్కులు ఇవ్వండి!

రాజ్యాంగ ధర్మాసనంలోని ప్రధాన న్యాయమూర్తి,మిగతా అందరు న్యాయమూర్తులకు, మేము హైదరాబాదులో 'క్వియర్ బంధు' అనే తల్లిదండ్రుల సంఘం తరపున అనేకమంది క్వియర్ వ్యక్తులు వివాహ సమానత్వం కోసం మీ కోర్టులో వేసిన పిటిషన్‌లకి సానుకూలంగా స్పందించమని విన్నవించుకుంటున్నాం.ట్రాన్స్, గే, లెస్బియన్, బైసెక్సుల్ పిల్లల తల్లిదండ్రులుగా మా పిల్లలు క్వియర్ వ్యక్తులుగా సమాజంలో ఎదుర్కొన్న తీవ్ర వివక్ష, పక్షపాతం, వెలివేతలని మేము ప్రత్యక్షంగా చూసాం. చదువుకునే స్కూళ్లల్లో తోటి విద్యార్థులు, కుటుంబాల్లో బంధువులు, పని స్థలాల్లో తోటి ఉద్యోగుల వేధింపుల వల్ల వాళ్ళు పడిన వేదన వారి మానసిక ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. మన సమాజంలో సమలైంగికత, ట్రాన్స్ ధోరణులు లేవని, ఇదంతా పాశ్చాత్య సంస్కృతి అని 'భారతీయ సంస్కృతి' పేరిట క్వియర్ వ్యక్తులని వ్యతిరేకించి, వేధించే ధోరణులు 150ఏళ్ల క్రితం బ్రిటిష్ వాళ్ళు చేసిన చట్టాలతో మొదలయినవే తప్ప అంతకంటే ముందువి కావు. భారతీయ సమాజం, సంస్కృతి క్వియర్ లైంగికతని, ట్రాన్స్ సంస్కృతిని సమర్థించింది అనటానికి మన పురాణాలే నిదర్శనం. అయితే 1947లో స్వతంత్రం వచ్చినప్పటికీ మన గణతంత్ర వ్యవస్థ ఆ బ్రిటిష్ చట్టాలని, ఆయా వేధింపు ధోరణులని కొనసాగించింది. ఆ తర్వాత దాదాపు 70ఏళ్ల పాటు భారత ప్రజాస్వామ్యం, ప్రభుత్వాలు క్వియర్ ప్రజలు తమ దేశంలో ఉన్నారనే సంగతే మర్చిపోవటంతో మా పిల్లల వంటి అనేక మంది ప్రజల బాధ, వేదన కొనసాగింది. 2014 నుంచి మీ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులు – 2014లో నల్సా తీర్పు, 2018లో 377 చట్టాన్నుంచి సమ లైంగికతని తీసేస్తూ వచ్చిన తీర్పు, ఆ తర్వాత 2019 ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల పరిరక్షణ చట్టం క్వియర్ వ్యక్తులని, సమూహాలని నేరపూరిత చట్టాల పరిధి నుంచి బయటకి తెచ్చి కొంత ఉపశమనాన్ని కల్పించాయి. ఆయా తీర్పుల ద్వారా భవిష్యత్తులో మా పిల్లలు ఈ దేశంలో పూర్తి స్థాయి పౌరులుగా బతకవచ్చనే ఆశని ఉన్నత న్యాయస్థానం మాకు కల్పించింది. అయితే ఇవి మొదటి అడుగులేనని, పూర్తి పౌరసత్వం, రాజ్యాంగం కల్పించే సమానత్వం పూర్తిగా పొందటానికి క్వియర్ వ్యక్తులు, సమూహాలు ఇప్పటికీ చాలా దూరంలో ఉన్నారని మాకు తెలుసు.ఉన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పులు క్వియర్ వ్యక్తులకు పూర్తి స్థాయిలో పౌర, ఆర్థిక, రాజకీయ హక్కులు ఇచ్చే దారులని వేశాయని మేము విశ్వసిస్తున్నాం. చదువు, ఆరోగ్యం, ఉద్యోగం చేసే హక్కులు మాత్రమే గాక తాము ఎంచుకున్న వ్యక్తులతో కుటుంబాన్ని ఏర్పర్చుకునే హక్కు, వివాహం చేసుకునే హక్కులు వారికి ఇవ్వటం అత్యవసరం. ఇల్లు అద్దెకి తీసుకోవటం, మాల్‌లో షాపింగ్ చెయ్యటం, సినిమాకి వెళ్ళటం వంటి ఎంతో సాధారణ విషయాలని కూడా డబ్బున్నప్పటికీ క్వియర్ వ్యక్తులు ఇప్పటికీ చేసుకోలేకపోతున్నారు. తల్లిదండ్రులుగా ఈ మాత్రం హక్కులని కల్పించే న్యాయపరమైన చట్రం లేకపోవటం మమ్మల్ని ఎంతో కలవరపెట్టి, భయపెట్టే విషయం.క్వియర్ వ్యక్తులకు కల్పించే పూర్తి సమాన హక్కులు వాళ్లకి కుటుంబాల్లో సమానత్వాన్ని ఇవ్వటమేగాక, కుటుంబాలు వారిని బయటకు నెట్టినప్పుడు స్వతంత్రంగా బతకటానికి ఎంతో ఉపకరిస్తాయి. అలా వారిని బైటకు నెట్టే కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఈ మధ్యనే ఢిల్లీలో జరిగిన ప్రజా వేదిక తెచ్చిన 'ఆప్నోన్ కా బహుత్ లగ్తా' (మన వాళ్ళే మనల్ని చాలా బాధిస్తారు) అనే నివేదిక పుట్టి పెరిగిన కుటుంబాలు, వివాహంతో ఏర్పడే కుటుంబాలు రెండూ కూడా క్వియర్ వ్యక్తులని, అజ్ఞానం, పక్షపాతం వల్ల హింసించి వేధిస్తాయనే విషయాన్ని బయటకి తెచ్చింది. చట్టపరమైన హక్కులు క్వియర్ వ్యక్తులకి అవసరమైన రక్షణ, సహకారం అందించి డిగ్నిటీతో జీవించగలిగే అవకాశాన్ని కల్పిస్తాయి. మన దేశంలో వివాహపరమైన హక్కులు మతపరమైన వ్యక్తిగత చట్టాల ద్వారా లభిస్తాయని, అవి చాలా సంక్లిష్టతతో కూడుకున్నవనీ, వాటిని మార్చటానికి చాలా వ్యతిరేకత ఉందనీ మాకు తెలుసు. అయితే మీ ముందుకు వచ్చిన అనేకమంది పిటిషనర్లు అర్థించినట్లు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకునే అందరికీ అనువుగా తయారు చేసిన మన దేశ పౌర వివాహ చట్టం స్పెషల్ మ్యారేజ్ చట్టంలో మార్పులు చేసి సమ లైంగికులకి వివాహం రిజిస్టర్ చేసుకునే హక్కు, దాని ద్వారా లభించాల్సిన ఇతర హక్కులు, వివాహం లేకుండా తమకి నచ్చిన వారితో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకునే హక్కులు కల్పించాలని మేము మిమ్మల్ని అర్థిస్తున్నాం. ఇతర పర లైంగిక వ్యక్తులు, ట్రాన్స్ కాని వ్యక్తుల లాగే మా పిల్లలకి కూడా కుటుంబం ద్వారా లభించే అన్నిరకాల హక్కులు – పిల్లలని పెంచుకునే హక్కు, వంశ పారంపర్యంగా వచ్చే ఆస్తి హక్కు, ఇన్స్యూరెన్స్, బ్యాంకు అకౌంట్స్ వంటి సదుపాయాలు ఏర్పర్చుకుని హక్కులు అన్నీ కూడా లభించేటట్లు చెయ్యాలని మేము కోరుకుంటున్నాం. మా క్వియర్ పిల్లలు కూడా, తమ ఇతర అక్కలు, చెల్లెళ్ళు, అన్నలు, తమ్ముళ్ల లాగే అన్ని రకాల హక్కులని పొంది వారితో సమానంగా జీవితాన్ని అనుభవించే అవకాశాలు పొందాలని మేము ఆశిస్తున్నాం. తల్లిదండ్రులుగా పిల్లలు అందరినీ సమానంగా చూసుకోవాల్సిన బాధ్యత మా మీద ఉంటుంది.

# వడదెబ్బ తగలకుండా ఉండాలంటే.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి

## ప్రముఖ వైద్యులు డా.కోట రాంబాబు... కేవిఆర్ హాస్పిటల్



మధిర మే 17 ప్రజా పాలన ప్రతినిధి:ఎండలో ఎలాంటి రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ బారిన పడే ప్రమాదముంది. ఎండలో తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని లేదు, మన శరీరంలో నీరు శాతం తగ్గినప్పుడు ఇంట్లో కూర్చున్నా వడదెబ్బ తగులుతుంది. దీనివల్ల శరీరం ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి, ఊపిరి పీల్చుకోవడం కష్టంగా ఉంటుంది. కొన్నిసార్లు ప్రాణం పోయే ప్రమాదం కూడా ఉంటుంది.

ఎవరికి ఎక్కువగా వస్తుంది... వాటి లక్షణాలు..

ఐదేళ్ల లోపు, 60 సంవత్సరాలు పైబడిన వారు త్వరగా ఎండదెబ్బకు గురవుతారు. అదే విధంగా గర్భిణీలు, బాలింతలు శరీరంలోని నీరు శాతాన్ని కాపాడుకుంటూ ఉండాలి. క్రీడాకారులు, స్థూలకాయులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, ఆరు బయుట వ్యాయామం చేసేవారికి వడదెబ్బ ఎక్కువ తగులుతుంది. మద్యం తీసుకునేవాళ్లు, మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డవాళ్లు, దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడే వారు, శరీరంలో నీరు శాతం తక్కువగా ఉండే వాళ్లకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వడదెబ్బ ప్రభావం ముందుగా శరీరంపై పడుతుంది. అధికంగా ఎండలో తిరగటంతో శరీరం మీది రక్త కణాలు కుంచించుకుపోతాయి. అనంతరం ఈ ప్రభావం కిడ్నీలు, లివర్ దెబ్బతినడానికి దారి తీస్తుంది. శరీరం నుంచి చెమట రావడం నిలిచిపోతుంది. నాడి వేగంగా కొట్టుకుంటుంది. శరీరం, మెదడు స్వాధీనంలో ఉండవు. సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఒక్కోసారి స్పృహ కోల్పోయి కోమాలోకి వెళ్లిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ లక్షణాలు కనబడితే వెంటనే వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తరలించాలి.

తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స.....

వడదెబ్బ తగిలిన వారిని నీడలో ఉంచాలి. బట్టలు వదులు చేసి చల్లటి నీళ్లతో తడపాలి, ఈ విధంగా చేయటంతో రక్తనాళాలు కుంచించుకుపోకుండా ఆపే అవకాశం ఉంటుంది. గజ్జల్లో, చంకల్లో, మెడ వద్ద ఐస్ ప్యాక్ లు పెట్టాలి. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు....

వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్ పెట్టుకోవాలి,తరచూ నీళ్ళు తాగుతుండాలి,కళ్లకు కూలింగ్ గ్లాసెస్ పెట్టుకోవాలి. టోపీలు, స్కార్ఫ్‌లు వాడితే మంచిది. అలాగే బయటకి వెళ్లేటప్పుడు వాటర్ బాటిల్ ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలి. మధ్యాహ్నం 12 గంటల నుండి ఐదు గంటల వరకు ఎండలో తిరగకపోవటం ఉత్తమం,ప్రతి అర్ధగంటకు మూడు వందల మిల్లీ లీటర్ల చొప్పున రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి.ఓ.ఆర్.ఎన్ నీళ్ళు, కొబ్బరికాయ, గ్లూ కోజ్ నీరు తీసుకోవటం మంచిది.నూనె పదార్థాల వాడకం తగ్గించాలి. పండ్లు ఎక్కువగా తీసుకోవాలి, పళ్లరసాలు తాగుతుండాలి. లిశరీరం లవణాలను కోల్పోకుండా ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఉప్పు వేసిన ద్రవాలు ఇవ్వాలి. చెమటను గ్రహించే, చల్లగా ఉండే వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. లివేసవిలో శీతల పానీయాలు అంత మంచిది కాదు. వాటికి బదులు కొబ్బరి బోండాం, మజ్జిగ వంటివి తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరంలోని లవణాలు కోల్పోకుండా జాగ్రత్త పడొచ్చు.

## ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి: బండారి లక్ష్మారెడ్డి




మేడిపల్లి, మే17 (ప్రజాపాలన ప్రతినిధి):ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ భరత్ నగర్లో ఆటో యూనియన్ సంఘం ఏర్పాటుచేసిన టీఏ, వీడిఏ జెండానుబీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జెండా ఆవిష్కరణ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.వారికి ఎలాంటి ఆపద వచ్చినా ముందు వుంటాను అని, ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, టీఏ,వీడిఏ రాష్ట్ర అధ్యక్షుడు నభి, యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి, రమేశ్, సర్దార్, సతీశ్ గౌడ్, బాలు యాదవ్, శివ, రవి, రాజు, కృష్ణ, వినోద్, కమలాకర్, ఆకాశ్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభాకార్యాల్లో పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని





బోనకల్ మే 17 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని బుధవారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. ముందుగా ఆళ్లపాడు గ్రామంలోని మరీది శ్రీను నాగమణిల కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించారు.అనంతరం రావినూతల గ్రామంలో షేక్ మస్తాన్ కుమారుడి యొక్క పంచల వేడుకకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ జామాలుద్దిన్,మండల కాంగ్రెస్ నాయకులూ చేబ్రోలు వేంకటేశ్వర్లు,బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు,గ్రామశాఖ అధ్యక్షులు వట్టికుండ రామకృష్ణ,బుంగరాములు పారా వెంకటమోహన్ రావు, మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా,సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేలాద్రి, యువజన కాంగ్రెస్ నాయకులు సే యేసుపోగు హేమూన్,మరీదుఆ వెంకయ్య,బుడగ జంగాల మండల అధ్యక్షుడు శ్రీపాటి నాగరాజు, బంధం సైదులు,గొర్రేముచ్చు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## మాసబ్ చెరువు తిలకించిన న్యాయవాదులు



ఇబ్రహింపట్నం మే తేది 17 ప్రజాపాలన ప్రతినిధి :ఈరోజు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో గల మాసబ్ చెరువును ఆల్ ఇండియా న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ వారి బృందం చెరువు కబ్జా గురవుతున్న సంగతి తెలుసుకొని ఈరోజు చెరువును చెరువు పరిరక్షణ సమితి సభ్యులు వారి బృందం తో సందర్శించి చెరువు పరిసరప్రాంతాన్ని కబ్జాకు గురి అవుతున్న ఏరియాను పరిలించిన పిమ్మట వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా రాష్ట్రం లో అనేక చెరువులను పూడికలు తీసిన పునరుద్ధరించిన ప్రభుత్వం అందులోభాగంగానే తుర్కయంజాల్ లోని మాసాబ్ చెరువును కూడా సుందరిరణ పేరుతో ఎంతో అభివృద్ధి చేస్తుంటే ప్రభుత్వానికి తూట్లు పొడిచి అక్రమార్కుల ఇలా యథేచ్ఛగా చెరువును కబ్జా చేసి నీళ్లతో ఉన్న ఉన్న చెరువును వందల కొద్దీ లారీల మట్టి తో రాత్రికి రాత్రి పూడుస్తున్న ఇర్రిగేషన్, మరియు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన చెరువు కబ్జాకు గురిఅవుతున్నది. కేవలం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పక్కదోవ పట్టిస్తూ ఎవరు కూడా అందులో కల్పించుకోవద్దని ఉందని దాన్ని బూచిగా చూపిస్తూ కబ్జాదారుల కు వత్తాసు పలకుతున్నారు ఇలాంటి అధికారులపై న్యాయ విచారణ చేసి దీనికి కారణమైన అధికారులను సస్పెండ్ చెయ్యాలని అలాగే చెరువును రేసర్వే చేసి ఎఫ్ టి ఎల్ హద్దులను గుర్తించాలని మాకు చేతనైనంత న్యాయపరమైన పోరాటం మావంతుగా చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో మాసాబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు రొక్కం చంద్రశేఖర్ రెడ్డి బచ్చిగళ్ల రమేష్ ప్రముఖ న్యాయవాది అరుణ్ కుమార్ రమావత్ కళ్యాణ్ నాయక్ రావుల వీరేశం మైలారం బాబు మహేందర్ రెడ్డి పార్ధసారిది వెంకటేశ్వర్లు ప్రభాకర్ రూప తదితరులు పాల్గొన్నారు.

# నయనం ప్రధానం ఇదం జగత్

**22వ వార్డు కౌన్సిలర్ నూలి సుధాంష్ కిరణ్ పటేల్**




వికారాబాద్ బ్యూరో 17 మే ప్రజాపాలన : శరీర భాగాలలో అతిముఖ్యమైన భాగము కండ్లు అని 22వ వార్డు కౌన్సిలర్ నూలి సుధాంష్ కిరణ్ పటేల్ అన్నారు. నయనం ప్రధానం ఇదం జగత్ అనే లోకోక్తి ప్రసిద్ధి చెందిందన్నారు. బుధవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని 22వ వార్డుకు సంబంధించిన ఆలంపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ నూలి సుదామ్స్ కిరణ్ పటేల్ ప్రారంభించారు. వార్డు ప్రజలకు ఆదర్శంగా ఉండేందుకు ముందుగా డాక్టర్ బాలక్రిష్ణచే కంటి పరీక్షను చేయించుకున్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ కంటి జబ్బుతో బాధపడే వారందరూ కంటి వెలుగు శిబిరానికి వచ్చి కళ్ళను పరీక్షించుకోవాలని సూచించారు. చిన్నారులు పెద్దలు సైతం తమ కళ్ళను పరీక్షించుకోవాలని హితవు పలికారు. కళ్ళను పరీక్షించిన అనంతరం అవసరమాకు వారికి కళ్లద్దాలను మందులను కంటి చుక్కల మందులను డాక్టర్లు పంపిణీ చేస్తారన్నారు. కళ్ళకు ప్రత్యేక శస్త్ర చికిత్స అవసరమగు వారికి పెద్దాసుపత్రికి డాక్టర్లు సిఫారసు చేస్తారని స్పష్టం చేశారు. కంటికి ఏ సమస్య వచ్చినా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రజలు కంటి జబ్బుతో బాధపడకూడదు అని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేశారని స్పష్టం చేశారు. 22వ వార్డు ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి జబ్బులతో బాధపడే వారందరూ సుదూర ప్రాంతాలకు వెళ్లి కళ్ళను పరీక్షించుకోవడం వ్యయ ప్రయాసాలతో కూడిన శ్రమ అని అన్నారు. ఇంటి గుమ్మానికి వచ్చి కంటి వైద్య నిపుణులు కళ్ళను పరీక్షించడం శుభ పరిణామం అని కొనియాడారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత ఆర్పి రమాదేవి వార్డ్ ఆఫీసర్ రాఘవేందర్ వీఆర్ఎస్ లీడర్లు కేదార్నాథ్ కే సురేష్ వి శ్రీనివాస్ వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ఆర్ధిక సాయం


**జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 17 మే ప్రజాపాలన : మర్పల్లి మండల పరిధిలోని జంషెడ్ పూర్ గ్రామానికి చెందిన మ్యాతరి ప్రేమ్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్ లో మంగళవారం రాత్రి మృతి చెందాడు. బుధవారం అట్టి విషయం తెలుసుకుని ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి ప్రేమ్ కుమార్ అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.

## దాహంతో వచ్చిన వారికి ఒక్క గ్లాస్ మంచి నీరు పోసి ఇచ్చిన వాళ్లకి కాశీ వెళ్లి వచ్చినంత ఫలితం

**పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్**



మధిర మే 17 ప్రజా పాలన ప్రతినిధి: మధిర లో ఉన్న ప్రతి ఒక్కరూ కోరుకుంటారు ఏమని... నేను నిజంగా కొంచెం సేవ చేయాలి... ఎలా? మిత్రమా మీరు ఆలోచించేది నిజమే అయితే ...మీకు ఖర్చు తక్కువ దాని ఫలితం ఎక్కువ..! ఇప్పుడు ఎండలు ముదురు తున్నాయి మన మధిర మండలం లో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు అందరూ మధిర వచ్చి నా ఈ ఎండలకి కావలసినది కాస్త చల్ల చల్లని మంచినీరు అది ఎక్కడో దూరంగా అరా కొరా వెలసే చలి వెంద్రాల దగ్గర కి వెళ్లి త్రాగాలి అదే మీ షాప్ దగ్గర ఒక్క కుండ కానీ, ఒక్క క్యాన్ గానీ ఉంచి ఒక్క గ్లాస్ పెడితే చాలు అదే నీకు పున్యం కూడా ,దాహం తో వచ్చిన వానికి ఒక్క గ్లాస్ మంచి నీరు పోసి నా కాశీ వెళ్లి వచ్చిన ఫలితం అని అన్నారు పెద్దలు ,మీది ఇల్లు ఐనా,షాప్ ఐనా ఇంటి ముందు ప్రతి ఒక్కరూ ఇలా చేయడం వలన మన మధిర కి వచ్చిన ప్రతి ఒక్కరూ కోరుకుంటారు మధిర బాగుండాలి, మనమూ బాగుండాలి అని, మరి మీరూ ప్రయత్నించండి.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం




మధిర మే 17 ప్రజా పాలన ప్రతినిధి: మధిర పట్టణ ప్రముఖులు పొంగులేటి ముఖ్య అనుచరుడు తాండ్ర తిరుమలరావు జ్యోతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని మతిస్థిమితం కోల్పోయిన వారికి వృద్ధులకు వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు. వారి కుటుంబీకులు.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండ్ర హరికృష్ణ, ఓజస్వి కంభంపాటి సురేష్, బాహటం శ్రీనివాసరాజు ,ఎర్రగుంట లక్ష్మీ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటున్న తాండ్ర తిరుమలరావు జ్యోతి కు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబీకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలు కుటుంబాల పరామర్శించిన మల్లు నందిని



మధిర, మే 17 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఇటీవలే మృతి చెందినటువంటి కంటేపూడి సావిత్రి, దారెల్లి గంగమ్మ, పైటిపూడి బాబురావు, కుటుంబాలను మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత ,మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని బుధవారం పరామర్శించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి కాంగ్రెస్ పార్టీ వాళ్ళ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, ఆదీములం శ్రీనివాసరావు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు



వికారాబాద్ బ్యూరో 17 మే ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది బుధవారం ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్ ను స్వీట్లు, బొకేలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించడం జరిగింది. కలెక్టర్ జన్మదినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హార్డ్ వేర్ కోసం ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమును ఆమోదించిన కేంద్ర క్యాబినెట్

## రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం స్థిరమైన వృద్ధిని సాధించిందని, గత 8 సంవత్సరాలలో 17% వార్షిక వృద్ధి రేటు దాటిందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉత్పత్తి సుమారు రూ. 9 లక్షల కోట్లకు చేరుకొని భారతదేశం మొబైల్ తయారీలో ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా అవతరించిందని ఆయనపేర్కొన్నారు. ఈ రంగం లోని టెలిఫోన్లు, మొబైల్ ఫోన్ల ఎగుమతులు 11 బిలియన్ డాలర్ల ప్రధాన మైలురాయిని దాటాయని దాదాపు రూ. 90 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని ఆయన తెలిపారు.ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థ భారతదేశానికి వస్తోందని, భారతదేశం ప్రధానఎలక్ట్రానిక్స్ తయారీ దేశంగా ఎదుగుతోందని, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ సాధించిన విజయం వల్ల ఐటీహార్డ్వేర్ కోసం కూడా ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ కు కేంద్ర కేబినెట్ ఈరోజు ఆమోదం తెలిపిందని శ్రీ వైష్ణవ్ వివరించారు.

**స్కీం ముఖ్యాంశాలు:**

ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ఐటీ హార్డ్ వేర్ విధానంలో ల్యాప్టాప్లు, టాబ్లెట్లు, ఆల్ ఇన్ వన్ పర్సనల్ కంప్యూటర్లు, సర్వర్లు మరియు అల్ట్రా స్మాల్ ఫ్యాక్టర్ పరికరాలు ఈ విభాగంలోకి వస్తాయి. ఈ పథకం యొక్క బడ్జెట్ వ్యయం రూ. 17 వేల కోట్లు. ఈ పథకం కాలవ్యవధి 6 సంవత్సరాలు. అంచనా పెంపుదల ఉత్పత్తి రూ. 3.35 లక్షల కోట్లు. ఆశించిన పెంపుదల పెట్టుబడి రూ. 2,430 కోట్లు. ఆశించిన పెరుగుతున్న ప్రత్యక్ష ఉపాధి 75 వేలు.

**స్కీం ప్రాముఖ్యత:**

భారతదేశం అన్ని గ్లోబల్ మేజర్లకు విశ్వసనీయ సరఫరా భాగస్వామిగా అభివృద్ధి చెందుతోంది. పెద్ద ఐటీ హార్డ్వేర్ కంపెనీలు భారత దేశంలో తమ ఉత్పత్తి కేంద్రాలను స్థాపించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయన్నారు. దీనికిబలమైన ఐటీ విభాగం మరింత మద్దతునిస్తోందన్నారు. పలు దిగ్గజ సంస్థలు ఈ ఉత్పత్తులను దేశీయ మార్కెట్ తో పాటు విదేశీ ఎగుమతులకు భారత దేశాన్ని కేంద్ర స్థానంగా మలచుకోవడానికి ముందుకు వస్తున్నాయని తెలిపారు.

## ప్రమాదవశాత్తూ కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధం



కోరుట్ల, మే 17 ( ప్రజాపాలన ప్రతినిధి ):కోరుట్ల మండలం వేంకటపూర్ శివార్లలో రోడ్డు పై వెళ్తున్న కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. చల్ గల్ నుండి కోరుట్ల వెళ్తున్న టాటా ఇండిక విస్టా కారుకు ఒక్కసారిగా మంటలు అంటుకోగా అందులో ఉన్న సుర బక్కయ్య అనే వ్యక్తి బయటికి దూకాడం వల్ల పెను ప్రమాదం తప్పింది. ఈ మంటలలో కారు మొత్తం దగ్ధం అయ్యింది. అక్కడే వున్న స్థానికులు వెంటనే ఫైర్ ఇంజన్ కి సమాచారము ఇవ్వగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు

## మధిరలోని కేవిఆర్ హాస్పిటల్ నందు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించిన డా.కోట రాంబాబు

**లాపరోస్కోపి పద్ధతిలో పసర తిత్తిలో ఉన్న 20 రాళ్ళను పసర తిత్తుతో సహా తొలగించిన డా. కోటా**



మధిర మే 17 ప్రజా పాలన ప్రతినిధి: మధిర లోని స్థానిక కేవిఆర్ హాస్పిటల్ నందు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు. ఒక మహిళ విపరీతమైన కడుపు నొప్పితో కేవిఆర్ హాస్పిటల్ కు రాగా వైద్యులు డా.కోట రాంబాబు ఆమెను పరీక్షించి ఆమెకు కడుపులో పసర తిత్తిలోని 20 రాళ్ళు ఉన్నట్లు స్కానింగ్ రిపోర్ట్స్ ద్వారా తెలిపారు. అత్యవసరంగా ఆపరేషన్ చేసి ఆ రాళ్ళను తొలగించాలని సూచించారు. లాపరోస్కోపి పద్ధతి ద్వారా ఆ పసర తిత్తిలోని ఉన్న రాళ్ళను పసర తిత్తితో సహా తొలగించారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ గతంలో కూడా ఇలాంటి కేసులు వచ్చాయి అని 5 సవత్సరాల క్రితం కూడా అనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఒక మహిళకు ఇలాగే పసర తిత్తిలో 35 రాళ్ళకు పైగా ఉంటే ఓపెన్ పద్ధతిలో ఆపరేషన్ చేసి తొలగించినట్లు తెలిపారు. ఇప్పుడు చేసిన ఆపరేషన్ కూడా మంచిగా జరిగింది అని ఆ మహిళ కూడా మంచిగా కోలుకుంటున్నట్లు తెలిపారు. ఆపరేషన్ చేసి మహిళ ప్రాణాలు కాపాడిన డా.కోట రాంబాబు కి, హాస్పిటల్ సిబ్బందికి వారి బంధువులు అభినందనలు తెలిపారు.

## సీఎం కప్ క్రీడా పోటీల విజేతలకు సర్టిఫికెట్ ప్రధానం



శంకరపట్నం మే 17 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 రోజులుగా నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల లో పాల్గొని గెలుపొందిన విజేతలకు బుధవారం సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత పాల్గొని క్రీడాకారులు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, ఎంపీఓ ఖాజా బషీరుద్దీన్, వివిధ పాఠశాల పిఈటిలు హరికిషన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సి.ఎం. కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, మే 17, ప్రజాపాలన : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సి.ఎం. కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సి.ఎం. కప్-2023 క్రీడా పోటీలను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని ఠాగూర్ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి పోటీలు తీసుకురావాలని, వీటితో పాటు బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, బాక్సింగ్, హేండ్బాల్, స్విమ్మింగ్, రెస్లింగ్, ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, లాన్ టెన్నిస్, షూటింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ విభాగాలలో ప్రతిభ గల క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక జరుగుతుందని, ఈ పోటీలకు జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 28 నుండి 31వ తేదీ వరకు అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, ఖోఖ, వాలీబాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, బాక్సింగ్, హేండ్బాల్, స్విమ్మింగ్, రెస్లింగ్, ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, లాన్ టెన్నిస్, షూటింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 15 సం?ల నుండి 36 సం॥ల వయస్సు గల క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. జిల్లా అధికారులు, అసోసియేషన్ కార్యదర్శులు, సీనియర్ పి.డి.లు, పి.ఈ.టి.లు పోటీల విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు. వివరాలకు 9346655441 లో సంప్రదించవచ్చని తెలిపారు.

## కే ఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంచార జాతుల వారికి నిత్యవసరుకులు పంపిణీ



మధిర పట్టణంలోని యాదవ బజారు చివర మధిర ఏటి ఒడ్డున నివసిస్తున్న సంచార జాతి కుటుంబ సభ్యులకు కె ఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంచార జాతుల వారికి నిత్యవసరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ కోన నరసింహారావు మాట్లాడుతూ ఆకాశంలోని చాలా నక్షత్రాలలో ఒక చిన్నపాటి నక్షత్రంలా ఇటువంటి వారికి సేవ చేయటం చాలా ఆనందంగా ఉందని ఇటువంటి వారు పరిసర ప్రాంతాలలో ఎంతమంది ఉన్న నిత్యవసరకులు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోన సుబ్బారావు, వేముల నవీన్ కుమార్, సామాజిక సేవకుడు లంగా కొండయ్య, ఆశ వర్కర్ నాగమణి ఫౌండేషన్ సభ్యులు జివిఆర్, పద్ధతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్**



మంచిర్యాల బ్యూరో, మే 17, ప్రజాపాలన: రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ నుండి మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణుతో కలిసి తహశిల్దార్లు, రైస్ మిల్లర్లు, ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు, పాడి కాంట్రాక్టర్లతో ధాన్యం కొనుగోలు, యాసంగి అంశాలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తహశిల్దార్లు తమ పరిధిలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని, సీనియారిటీ ప్రకారం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే దిగుమతి చేసుకొని, లారీలను తిరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్లు ఇంటర్మీడియట్ గోదాము ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణా, దిగుమతి అంశాలలో అలసత్వం వహించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు తమ పరిధిలో ఉండే కేంద్రాలకు తగు సూచనలు చేసి ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు రోజువారిగా రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని, ప్యాడి కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాలకు సకాలంలో లారీలు సమకూర్చాలని తెలిపారు. ధాన్యం సంచులు 17 శాతం కంటే తక్కువ తేమ శాతం ఉండేలా చూసుకోవాలని, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణా అధికారుల ధృవీకరణ లేకుండా ధాన్యం కొనుగోలు చేయకూడదని, రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ నమోదు చేయాలని తెలిపారు.

## సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, మే 17, ప్రజాపాలన : సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల (కలెక్టరేట్) భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో కొనసాగుతున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా శాఖల కార్యాలయాల గదులు, సమావేశ మందిరం, దరఖాస్తుదారులు వేచి ఉండేందుకు ఏర్పాటు చేసిన గది, భవన ఆవరణలో చేపట్టిన మొక్కల పెంపకం పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) నిర్మాణాలలో భాగంగా జిల్లాలో చేపట్టిన కలెక్టరేట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, భవన సముదాయంలో అన్ని శాఖల కార్యాలయాలతో పాటు దరఖాస్తులు వేచి ఉండే ప్రాంతాలలో మిషన్ భగీరథ పథకం క్రింద త్రాగునీరు, విద్యుత్ సరఫరా పనులను పూర్తి చేయాలని, కలెక్టరేట్కు వచ్చే అంతర్గత రహదారి ఏర్పాట్లను పూర్తి చేయాలని, గార్డెనింగ్ పనుల నిర్వహణపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ అధ్యక్షతన రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల కమిటీ ఏర్పాటు



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కమిటీలో సభ్యులుగా ప్రభుత్వ సలహాదారు కేవీ రమణ, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, వివిధ శాఖల ఉన్నతాధికారులు కొనసాగనున్నారు. దశాబ్ది ఉత్సవాల కమిటీ కన్వీనర్గా ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ వ్యవహరించనున్నారు. పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తొమ్మిదేండ్ల అనతికాలంలోనే దేశానికే ఆదర్శంగా పాలన కొనసాగిస్తూ, పదవ వసంతంలోకి అడుగిడుతున్న చారిత్రక సందర్భంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా, ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్సవాలు తెలంగాణ సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ ఘనకీర్తి దశ దిశలా చాటేలా, ప్రతి హృదయం ఉప్పొంగేలా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సీఎం సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ వరకు, రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2వ తేదీ నుంచి 21 రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

**పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు.... మల్లు నందిని విక్రమార్క**



మధిర మే 17 ప్రజా పాలన ప్రతినిధి:ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 9.5 జిపితో మాటూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మైలవరపు సతీష్-నాగలక్ష్మి కుమారుడు మైలవరపు సాయి వినయ్ ని వారి స్వగృహం నందు బుధవారం మల్లు నందిని విక్రమార్క శాలువా కప్పి సన్మానించారు. ప్రతిభ ఉంటే ఏదైనా సాధ్యమేనని ఈ సందర్భంగా నందిని విక్రమార్క అన్నారు.

## నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని రాక



బోనకల్, మే 17 ప్రజా పాలన ప్రతినిధి: జూన్ 4న జరిగే ప్రజాగర్జన బహిరంగ సభ జయప్రదం చేయడంలో భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండలంలోని ముష్టికుంట్ల, బ్రాహ్మణ పల్లి, కలకోట, రాయన్నపేట, మోటమర్రి గ్రామాలలో నేడు పర్యటించనున్నారని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పక్షాలు అన్ని కలిసి బిజెపిని గద్దె దించేందుకు, రాబోయే ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించేందుకు, ప్రజాగర్జన ముగింపుసభను లక్ష మందితో కొత్తగూడెంలో జూన్ 4న నిర్వహిస్తున్నామన్నారు. ఈ పర్యటనలో కూనంనేనితో పాటు సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ లు పాల్గొననున్నారన్నారు. కావునా పార్టీ సభ్యులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.

# మండల పరిషత్ సమావేశంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి... ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



గోకవరం ప్రజా పాలన మే 17: మండల పరిషత్ బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలి. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అధికారులకు సూచించారు. రైతులు తీసుకోవలసిన సలహాలు సూచనలు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు పరిధిలోని రైతులతో సమావేశాలు నిర్వహించడం లేదని వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సుమారు 150 మందికి ఇచ్చిన సర్వే నెంబరు 158 లో ఇళ్ల స్థలాలులో లేఅవుట్ లో మట్టి తోలి చదును చేయించారు. పాత పట్టాదారులకే ఆ స్థలాలు ఇప్పించాలని రెవిన్యూ అధికారులను పాటీ రాంబాబు కోరారు . తడిచిన వరీ ధాన్యము మొక్కజొన్న తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా. నాణ్యత గల మొక్కజొన్న వరీ ధాన్యము మాత్రమే కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారనిరైతులు తమ పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించినప్పుడు వాహనాలకు రవాణా ఖర్చులు ఇవ్వడం లేదన్నారు. రంపయర్రంపాలెం గ్రామంలో ఇటీవల జగనన్న ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు కోర్టు వివాదంలో ఉన్నాయని ఇళ్ల స్థలాల మధ్య నోటీస్ ఫ్లెక్సీలు పెట్టారు. దీని పై స్థానిక రెవెన్యూ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు చెబుతున్న. ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు అని పాటి రాంబాబు ఆరోపించారు అలాగే 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు లేఅవుట్ ని మట్టి తోలి చదును చేయించారు పాత పట్టాదారులకే ఆ స్థలాలు ఇప్పించాలని రెవిన్యూ అధికారులను పాటీ రాంబాబు కోరారు . ఇటీవల జరిగిన భూములపై రీ సర్వే సక్రమంగా చెయ్యాలని రైతులకు ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్నారు ఈ విషయమై రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ భూ సర్వే పూర్తయిన రెండు రోజులలో సర్వే కాగితాలు రైతులకు ఇస్తామన్నారు. అదేవిధంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రాధన్యత ఇవ్వాలని మండల వైసీపీ కన్వీన పాటి రాంబాబు అన్నారు . పశు వైద్య అధికారి మాట్లాడుతూ మనుషులకు మాదిరిగానే పశువులకు కూడా ఎమర్జెన్సీ సర్వీస్ ఉందని రైతులు ఎవరైనా 1962 నెంబర్ కు ఫోన్ చేసినట్లయితే ఎమర్జెన్సీ వాహనం వచ్చి పశువులకు చికిత్స చేస్తారని తెలిపారు. వెలుగు సమాఖ్య అధికారి మాట్లాడుతూ మండలంలో 1800 మహిళా సంఘాలు ఉన్నాయని వాటిలో 1460 సంఘాలకు మాత్రమే ఆసరా సొమ్ము వచ్చిందని మిగిలిన సంఘాలకు నెల ఆఖరుకి వస్తుందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని బడ్జెట్ వివరాలను ఈ సమావేశం తెలియజేశారు 23. 24 సంవత్సరనికి 193 కోట్ల 29 లక్షల 41 వేల 8 వందల రూ.లు రాబడి ఉందని, ఈ సంవత్సరమునకే 193 కోట్ల 26 లక్షల 70 వేల 985 రూ.లు ఖర్చు ఉందని 23-24 సంవత్సరానికి 2 లక్షల 70 వేల 870 రూ.లు మిగులు బడ్జెట్ గా ఉందని ఎంపీడీవో తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, కోట సత్యవతి, కొత్తపల్లి బాబి,వైస్ మడికి మైనర్ బాబు గోవాడ అప్పారావు , తోలేటి రమ్యశ్రీ ప్రసాద్, కో ఆప్షన్ నెంబర్ షేక్ మిరాభి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అంబటి రజని, వ్యవసాయ శాఖ అధికారి రాజేశ్వరి పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# బాపట్ల అక్రమ ఇసుకను ఆపేదెవరు..?




బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 17: గతంలో బాపట్ల గురించి చెప్పుకోదగినవి ఏమైనా ఉన్నాయంటే విద్యా రంగం సూర్య లంక బీచ్ తప్పితే మరేమి కనపడేవి కాదు కానీ ఇప్పుడు గర్వంగా చెప్పుకోవడానికి బాపట్ల జిల్లా,మెడికల్ కాలేజ్,నర్సింగ్ కాలేజి,నాలుగు లైన్ల బైపాస్,100 అడుగుల కర్లపాలెం టు చీరాల జిబిసి రోడ్డు ఉన్నాయి, అయితే కొంతకాలం క్రితం బాపట్ల జిల్లా అభివృద్ధికి దోహదపడే బైపాస్ పనులు కొంత కాలం ఆగిపోయాయి అలాగే మెడికల్ కాలేజీ పనులు ప్రారంభం కాలేదు దీనికి కారణం ఇసుక లోటు, దీన్ని అధిగమించడానికి త్వరగా బైపాస్ పనులు పూర్తి చేయడానికి బాపట్ల శాసనసభ్యులు కోన. రఘుపతి చొరవ తీసుకొని ఊరి చివర ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగని ప్రాంతంలో వ్యవసాయం చేయని భూముల్లో ఇసుక తవ్వకాలకు మైనింగ్ శాఖ నుండి అనుమతులు ఇప్పించటం వలన బైపాస్ పనులు వేగవంతంగా జరుగుచు త్వరలో పూర్తి అయ్యే దశకు వచ్చాయి, అలాగే మెడికల్ కాలేజీకి కూడా ఇసుక అవసరం ఉండటంతో అందుకు కూడ మైనింగ్ శాఖ నుండి అనుమతులు తీసుకొని కేవలం మెడికల్ కాలేజీకి మాత్రమే ఇసుక సరఫరా చేసుకునే విధంగా అధికారులు అనుమతులు మంజూరు చేయడం జరిగింది కానీ స్వలాభం,దనాశతో కూడిన కొంతమంది ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు, మెడికల్ కాలేజీకి వెళ్లవలసిన ఇసుకను ప్రైవేట్ వెంచర్లకు బడ బాబుల అపార్ట్మెంట్ల నిర్మాణాలకు అక్రమంగా తరలిస్తున్నారు, పేదవారు జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు జరుపుకునేవారు ఇసుక కావాలని అడిగితే 10,000 కు తక్కువకు పోయమని తమ ఇసుక బంగారం అని ఇసుక కావాలి అంటే 10000 ఇవ్వాల్సిందే నని వసూలు చేస్తున్నారు, ప్రైవేట్ వెంచర్లకు ఏడు వేల నుండి 9వేల లోపు తక్కువ కి తోలుతూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారు, బాపట్ల పట్టణంలో కాని రూరల్ లో కాని రియల్ ఎస్టేట్ వెంచర్లకు మెరక నిమిత్తం ఇసుక తోలాలంటే వీరు మాత్రమే తోలాలి, మైనింగ్ అనుమతులు అయిపోయినా కూడా ఎటువంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలించటం జరిగింది,కొన్ని వేల టిప్పర్ల ఇసుక లోడ్లు అక్రమంగా తరలించారు అంటే దీనిలో వారి ఆదాయం ఎంత ఉంటుందో ఊహించవచ్చు, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని ప్రశ్నిస్తే తనకు ఎటువంటి సంబంధం లేదని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి క్వారీ అని శాసనసభ్యుని పిఎ అంతా చూసుకుంటారని తాను కేవలం మధ్యవర్తిని మాత్రవే అని అంటున్నారు, మైనింగ్ అనుమతులు ఆగిపోయి మరల ఇచ్చారు అంటూ ఇసుక తవ్వకాలు ప్రారంభించి పగటి పూట మెడికల్ కాలేజీకి ఇసుక తరలిస్తూ రాత్రి వేళల్లో బైపాస్ పక్కన వెంచెర్లకు తరలిస్తున్నారు,ఇది ఇలాగే కొనసాగితే బాపట్ల మొత్తం గుంటలు చెరువులు రియల్ ఎస్టేట్ వెంచర్లు మాత్రమే మిగులుతాయి పంట పొలాలు కనపడవు,దీనిని అరికట్టకపోతే మెడికల్ కాలేజీకి నిర్మాణ పనులకు ఇసుక కొరత ఏర్పడి కాలేజీ పనులు ఆగిపోయే పరిస్థితి లేకపోలేదు,ఇసుక తవ్వకాలు చేసిన చోట్ల పెద్ద పెద్ద చెరువులు ఏర్పడినవి ఒక్కొక్క చెరువు లోతు కనీసం 20 అడుగులు ఉంటుంది ఆ చెరువుల్లో చేపలు పెంచుతున్న నిర్వహకులు చెరువు చుట్టూ ఎటువంటి భద్రతా చర్యలు ఏర్పాటు చేయకపోవడం పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది అంత లోతున ఉన్న చెరువుల్లో జంతువులు కానీ చెరువులకు సమీపంలో నివాసం ఉంటున్న గ్రామ ప్రజలు కానీ చిన్న పిల్లలు కానీ వాటిలో పడితే ప్రాణాలు దక్కించుకునె అవకాశమే లేదు అధికారులు లంచాలకు అలవాటు పడి వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వీరి వద్ద నుండి మాముళ్ళు తీసుకుంటూ చోద్యం చూస్తున్నారు,

అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగి సంబంధిత ఇసుక క్వారీలపై ప్రతిష్టమైన దర్యాప్తు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీ నిర్వహిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## దివీస్ లేబొరేటరీస్ క్యాంపస్ సెలక్షన్స్ లో ప్రాథమికంగా 35 మంది ఎంపిక



చీరాల, మే 17, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి లో, దివీస్ లేబొరేటరీస్ వారు ఆఫ్ క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరి వనమా. రామకృష్ణారావు తెలియజేశారు. దివిస్ లేబరేటరీస్ వారి ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలోని రిక్రూట్మెంట్ ఫెసిలిటినందు నిర్వహించినట్లు, కళాశాల ప్రధాన అధ్యాపకులు డా. మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్ కు, 60 మంది ఉద్యోగార్ధులు హాజరైనట్లు తెలిపారు. దివిస్ లేబరేటరీస్ నుండి హెచ్ ఆర్ విచ్చేశారని తెలిపారు. హెచ్ ఆర్ మాట్లడుతూ, దివిస్ లేబరేటరీస్ లో గల ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగులకు కల్పించే సౌకర్యాలను తెలిపారు. కళాశాలలో జరిగిన మొదటి రౌండ్ ఎంపికలో 35 మంది ఎంపిక కాగా, వీరికి తరువాత ఆన్లైన్లో ఇంటర్వ్యూలను నిర్వహించి తుది ఎంపికలను ఖరారు చేస్తారని తెలిపారు. ఈ క్యాంపస్ సెలక్షన్స్ కి ఎంపికైన విద్యార్థులకు, అర్హత ను బట్టి సంవత్సరానికి రు2.40లక్షల నుండి రు.2.88 లక్షల వార్షిక వేతనము, ఇతర సౌకర్యాలను, దివీస్ లేబొరేటరీస్ అందజేస్తారని, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ యన్. పూర్ణచంద్రరావు తెలిపారు.

## ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను గెలిపించేంతవరకు విశ్రమించే ప్రసక్తే లేదు



వేటపాలెం, మే 17, ప్రజాపాలన : చీరాల ఎమ్మెల్యేగా వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ ను, అత్యధిక మెజారిటీతో గెలిపించేంతవరకు, విశ్రమించే ప్రసక్తి లేదని, కఠారి వారి పాలెం, రామాపురం గ్రామ పెద్దలు స్పష్టం చేశారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మం డలం, కఠారివారిపాలెం, రామాపురం గ్రామాల పెద్దలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, రాజ్యసభ సభ్యులు-రీజనల్ కోఆర్డినేటర్ బీద మస్తాన్‌రావు, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్, నెల్లూరు జిల్లా ఆఫ్కా ప్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు లని మర్యాదపూర్వకంగా కలిశారు. వాళ్ళ సమస్యల గురించి తెలియజేస్తూ, గతంలో తాము పడ్డ ఇబ్బందు లు, ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ లు వచ్చిన తర్వాత,ప్రశాంత వాతావరణం నెలకొందని, వివరిస్తూ హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామాల్లో ప్రస్తుతం అభివృద్ధి పనులు, ఎమ్మెల్యే, వైసిపి ఇన్చార్జ్ ల చొరవతో, చాలా బాగా జరుగుతున్నాయని, చిన్న పాటి సమస్యలను పరిష్కరిస్తే జీవితాంతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తామని, కరణం వెంకటేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించేంత వరకు, విశ్రమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆవుల కొండలు, మూర్తి, అంకయ్య, పెద్ద కాపు కటారి వెంకటేశ్వర్లు, చిన్న కాపు కటారి తిరుపతయ్య, మూడో కాపు కొండూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలకు హాజరైన వైసిపి అతిరధ మహారధులు



పర్చూరు, మే 17, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు మండలంలో, జడ్పీటీసీ భవనం శ్రీ లక్ష్మీ- శ్రీనివాసరెడ్డి ల మనవడు అక్షజ్ జన్మదిన వేడుకలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అతిరథ,మహారధులు హాజరయ్యారు. వైసిపి కీలక నేత, మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ తదితర అతిరథ మహారధులు హాజరైయ్యారు. కార్యక్రమంలో పర్చూరు జడ్పీటీసీ, ఎంపీటీసీ లు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, యాతం మేరీబాబు, సునీల్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఇన్చార్జిని కలిసిన ఆరోగ్య శ్రీ స్పెషల్ ఆఫీసర్



చీరాల, మే 17, ప్రజాపాలన : వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబును, స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు, ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ స్పెషల్ ఆఫీసర్ యాదల. అశోక్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటేష్ కు పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఇరువురు చర్చించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల మేరకు, పేదలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా కృషి చేస్తున్న అశోక్ బాబును, వెంకటేష్ అభినందించారు.

## దుర్గమ్మ సన్నిధిలో మంత్రాలయం మఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థరు స్వామీజీ చైర్మన్ కర్నాటి



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి:శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం, మంత్రాలయం మఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థరు స్వామీజీ వారు శ్రీ అమ్మవారి ఆలయంనకు విచ్చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు , ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామిజి వారు శ్రీ అమ్మవారిని దర్శనము చేసుకొని, పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి స్వామివారికి వస్త్రములు సమర్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరము ఆలయ వేద పండితులు, అర్చకుల వారు స్వామీజీ వారికి వేదస్వస్తి పలికారు. అనంతరం ఆలయ ట్రస్టుబోర్డ్ ఛైర్మన్ స్వామీజి వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, ప్రసాదములు సమర్పించగా, స్వామీజీ వారు అందరికీ అనుగ్రహభాషణము చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు నంబూరి రవి, దేవిశెట్టి బాలకృష్ణ, బచ్చు మాధవీ కృష్ణ గార్లు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్ లకు "పెన్ " అభినందనలు

**"పెన్ " సంఘ శ్రేయోభిలాషులు, మాకు అత్యంత ఆప్తులు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ గారు, ఎండోమెంట్ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ లను విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమహాలక్ష్మి యజ్ఞం సందర్భంగా సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మునుపెన్నడూ లేనివిధంగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వైభవోపేతంగా శ్రీ మహాలక్ష్మి యజ్ఞ మహోత్సవం విజయవంతంగా నిర్వహిస్తున్న సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్ )నేతలు బడే ప్రభాకర్, బండ్రెడ్డి కిషోర్ కుమార్, టీవి రంగారావు లు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## నేడు రిలీజ్ కానున్న "2018" తెలుగు ట్రైలర్!




ఇటీవల విడుదలైన సర్వైవల్ డ్రామా 2018, మలయాళ సినిమా చరిత్రలో భారీ రికార్డును నెలకొల్పింది. 2018 చిత్రం అత్యంత వేగంగా 100 కోట్ల రూపాయల గ్రాస్ క్లబ్‌లో చేరిన మలయాళ చిత్రంగా నిలిచింది. ఈ చిత్రం విడుదలైన 11 రోజుల్లోనే ఈ భారీ ఫీట్‌ని సాధించింది. మోహన్‌లాల్ యొక్క లూసిఫర్ 12 రోజుల్లో 100 కోట్ల రూపాయలు వసూలు చేసిన రికార్డును అధిగమించింది. 2018 ఆల్ టైమ్ అత్యధిక వసూళ్లు చేసిన మలయాళ సినిమాలలో మూడవది. మోహన్‌లాల్ యొక్క పులిమురుగన్ రూ. 137.75 కోట్లు, మరియు లూసిఫర్ రూ. 125.10 కోట్ల తర్వాత మాత్రమే ఉంది. ఈ చిత్రం పలు మలయాళం లో కొన్ని చిత్రాలను అధిగమించడం మాత్రమే కాకుండా, సాలిడ్ గా వసూళ్లు రాబడుతూ, సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రం తెలుగు లో రిలీజ్ కి రెడీ అవుతోంది. ఈ చిత్రం ట్రైలర్ ను రేపు సాయంత్రం 6 గంటలకు రిలీజ్ చేయనున్నట్లు సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. 2018 సంవత్సరంలో కేరళ అంతటా అనేక జిల్లాలను ధ్వంసం చేసిన వినాశకరమైన వరదల ఆధారంగా రూపొందించబడింది. వేలాది మంది బాధితులను రక్షించడంలో పౌరులు మరియు ప్రభుత్వ అధికారుల సాహసోపేతమైన ప్రయత్నాలు మరియు త్యాగాలను ఈ సినిమా ప్రదర్శిస్తుంది. టోవినో థామస్, కుంచాకో బోబన్, ఆసిఫ్ అలీ, వినీత్ శ్రీనివాసన్, లాల్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి జూడ్ ఆంథని జోసెఫ్ దర్శకత్వం వహించారు.

## టాలీవుడ్ హీరోల బాలీవుడ్ సెంటిమెంట్ ని డార్లింగ్ బ్రేక్ చేస్తాడా?



టాలీవుడ్ హీరోల బాలీవుడ్ సెంటిమెంట్ ని డార్లింగ్ ప్రభాస్ బ్రేక్ చేస్తారా? కొన్ని దశాబ్దాలుగా టాలీవుడ్ హీరోలకు ఎదురవుతోన్న ఓటీమికి డార్లింగ్ చెక్ పెడతారా? అంతటి సమర్ధడిగా డార్లింగ్ ని భావించొచ్చా? అన్న ప్రశ్నలు ఇప్పుడు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారాయి. ఇంతకీ ఏంటా? కథ అంటే అసలు వివరాల్లోకి వెళ్లాల్సిందే. తెలుగు చలన చిత్ర పరిశ్రమ నుంచి బాలీవుడ్ లో లాంచ్ అయిహీరోలు ఎంతో మంది ఉన్నారు. కానీ వాళ్లలో ఎవరూ సక్సెస్ కాలేదు. టాలీవుడ్ రేంజ్ లో బాలీవేడ్ లో ఏ ఒక్క హీరో కూడా నిలదొక్కుకోలేదు. చిరంజీవి.. నాగార్జున..వెంకటేష్ తరం నుంచి ఆతర్వాత తరం రామ్ చరణ్ వరకూ బాలీవుడ్ లో చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. స్ట్రెయిట్ హిందీ సినిమాతో అక్కడా మార్కెట్ కోసం ఈ హీరోలంతా తీవ్ర ప్రయత్నాలు చేసినవారే. కానీ ఫలితాలు మాత్రం ఏమంత ఆశాజనకంగా రాలేదు. ఇటీవలే స్టార్ నిర్మాత బెల్లకొండ సురేష్ తనయుడు సాయి శ్రీనివాస్ సైతం ఛత్రపతి రీమేక్ తో బాలీవుడ్ లో లాంచ్ అయ్యాడు. ఆ సినిమాకు 60 కోట్ల రూపాయలు ఖర్చు చేసారు. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ ...స్టోరీకి తగ్గ కటౌట్ కావడంతో సక్సెస అవుతాడని అంతా భావించారు. కానీ తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అక్కడ రిజల్ట్ చూసిన తర్వాత అనసర ప్రయత్నంగా కనిపించిందని విమర్శకులు భావించారు. బాలీవుడ్ నుంచి ఈ రకమైన విమర్శలకు టాలీవుడ్ హీరోలకు కొత్తేం కాదు. సీనియర్ హీరోలు సైతం ఇలాంటి వాటిని ఫేస్ చేసిన వారే. ఏ పరిశ్రమలోకైనా కొత్త వారు వస్తున్నారంటే? అక్కడంత తొందరగా యాక్సె చేయరు. అందుకు సమయం పడుతుంది. సహనం కావాలి. ఆరకంగా బాలీవుడ్ నుంచి కొన్నేళ్లగా టాలీవుడ్ హీరోలకి సరైన డెబ్యూ సక్సెస్ అక్కడ దక్కలేదు. మరి ఇప్పుడా లెక్కలన్నింటిని డార్లింగ్ ప్రభాస్ సరిచేయాల్సి ఉంది. ఆదిపురుష్ సినిమాతో ప్రభాస్ బాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇదే అతని తొలి హిందీ సినిమా. తెలుగుతో పాటు హిందీలోనూ తె రకెక్కించి రిలీజ్ చేస్తున్నారు. బాహుబలి..సాహో లాంటి సినిమాలు హిందీ మార్కెట్ లో సక్సెస్ అయినా అవి పూర్తిగా తెలుగు చిత్రాలు. అనువాద రూపంలో మాత్రమే హిందీకి వెళ్లాయి. కానీ అదిపురుష్ తొలి హిందీ సినిమా. అందుకే అక్కడ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పాన్ ఇండియాకి కనెక్ట్ అయ్యేలా రామాయణం కథని ఆధారంగా చేసుకున్నారు. తొలుత సినిమాపై కాస్త నెగిటివ్ ప్రచారం వచ్చినా.. ట్రైలర్ వాటన్నింటిని చెరిపేసింది. ఇప్పుడు ఆద్యంతం పాజిటివ్ వైబ్ క్రియేట్ అవుతుంది. ఇంకా మరో రెండు నెల్లో సినిమా ప్రేక్షకుల ముందుకు రావడంతో అభిమానులు అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డార్లింగ్ బాలీవుడ్ ఫ్లాప్ సెంటిమెంట్ ని చెరిపేసి సరికొత్త రికార్డుల దిశగా పయనించాలని కోరుకుంటున్నారు. కొన్ని రకాల ఫలితాలతో ప్రభాస్ కూడా హ్యాపీగా లేకపోవడంతో ఆదిపురుష్ వాటన్నటింటికి సరైన బదులిస్తుందని ధీమా వ్యక్తం అవుతోంది.

## సూపర్ స్ట్రాంగ్ గా "ది కేరళ స్టోరీ"




దేశ వ్యాప్తంగా ది కేరళ స్టోరీ చిత్రం సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. చిన్న సినిమాగా థియేటర్ల లోకి వచ్చిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం వర్కింగ్ డేస్ లో కూడా అద్భుతమైన వసూళ్లను రాబడుతూ, ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. చిత్రం నిన్న మరో 9.65 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. దీంతో ఈ చిత్రం ఇప్పటి వరకూ 156.6 కోట్ల రూపాయలను వసూలు చేయడం జరిగింది. అయితే బాలీవుడ్ స్టార్ హీరోల సినిమాలను కూడా బీట్ చేసి టాప్ 5 లో నిలిచింది. ఈ ఏడాది బాలీవుడ్ బాక్స్ ఆఫీస్ వద్ద పఠాన్ తర్వాత అత్యధిక వసూళ్లను రాబట్టిన చిత్రం గా ది కేరళ స్టోరీ నిలిచింది. రన్ బీర్ కపూర్ తూ జూటి మెయిన్ మక్కర్, కిసి కా భాయ్ కిసి కి జాన్, భోళా చిత్రాలు తర్వాత స్థానం లో ఉన్నాయి. అదా శర్మ, సిద్ది ఇద్నాని కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సుదిప్తో సేన్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం లాంగ్ రన్ లో మరింత వసూళ్ళను రాబట్టే అవకాశం ఉంది.

## చెత్త నిర్ణయంతో విరూపాక్ష రికార్డ్ మిస్



సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ నటించిన తాజా చిత్రమే 'విరూపాక్ష'. హర్రర్ థ్రిల్లర్ జోనర్లో కార్తీక్ దండు అనే కొత్త దర్శకుడు తెరకెక్కించిన ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీనికి ఆరంభంలోనే మంచి టాక్ రావడంతో ప్రేక్షకుల నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. దీంతో ఈ మూవీ వారంలోనే బ్రేక్ ఈవెన్ టార్గెట్ను సైతం చేరుకుని హిట్ అయింది. 'విరూపాక్ష' మూవీ ప్రస్తుతం నాలుగో వారం కూడా విజయవంతంగా ప్రదర్శితం అవుతోంది. ఇప్పుడు కూడా ఈ చిత్రానికి రోజుకు రూ. 20 లక్షలు షేర్ తగ్గకుండా వసూళ్లు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సినిమాను ఓటీటీలోకి విడుదల చేయబోతున్నారు. మే 21వ తేదీ నుంచి దీన్ని నెట్ఫిక్స్‌లో స్ట్రీమింగ్ చేస్తున్నారు. దీనిపై సదరు సంస్థ ప్రకటన కూడా వదిలింది. సాయి ధరమ్ తేజ్ నటించిన 'విరూపాక్ష' మూవీ విషయంలో ఆరంభం నుంచి అంతా మంచే జరిగింది. కానీ ఓటీటీ స్ట్రీమింగ్ విషయంలో మాత్రం నిర్మాతలు తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతోన్నాయి. దీనికి కారణం ఈ సినిమా ఇప్పటికీ మంచిగానే ప్రదర్శితం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఓటీటీలోకి తీసుకు రావడం చెత్త నిర్ణయం అని అంటున్నారు. అంతేకాదు 'విరూపాక్ష' చిత్రం ఇప్పటి వరకూ రూ. 95 కోట్లు వరకూ గ్రాస్ను వసూలు చేసింది. ఇది మరో వారం పది రోజులు థియేటర్లలో ఆడి ఉంటే వంద కోట్ల మార్కును చేరుకునేది. అదే జరిగితే సాయి ధరమ్ తేజ్ కెరీర్లో టాప్ రికార్డు వచ్చేది. కానీ ఇప్పుడు ఈ సినిమాను ఓటీటీలోకి విడుదల చేయడం వల్ల గొప్ప రికార్డు కూడా మిస్సైందని ఫ్యాన్స్ నిర్మాతలను ఏకిపారేస్తున్నారు. ఒక్క 'విరూపాక్ష' విషయంలోనే ఇలా జరగలేదు. ఈ మధ్య కాలంలో తెలుగులో వచ్చిన చాలా మంచి మంచి చిత్రాలు కూడా థియేటర్లలో మంచి రన్ ఉండగానే డిజిటల్ స్ట్రీమింగ్ జరుపుకున్నాయి. నిర్మాతలు ఓటీటీ సంస్థ నుంచి వచ్చిన భారీ డీల్స్కు కక్కుర్తి పడడం వల్లే సినిమాలు ఇలా ముందుగా స్ట్రీమింగ్ చేసుకుంటోన్నాయి. దీనివల్ల కలెక్షన్లు రికార్డులపై ఇలాగే ప్రభావం పడుతుందని చెప్పుకోవచ్చు.

## శ్రద్ధా దాస్ అందాల విస్ఫోటనం..!



శ్రద్ధాదాస్ ని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోయిన్ అవ్వాలనే ఆశతో ఆమె ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కానీ ఆ ఆశలు నెరవేరలేదు. చెప్పుకోవడానికి చాలా సినిమాలే చేసినా ఏదీ పెద్దగా ప్రాధాన్యత ఉన్న పాత్ర కాదు. ముఖ్యంగా సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలు చేసింది. అలా అని ఆమెకు అందం కొదవా అంటే కాదు. అందం మొత్తం పోగేసినట్లుగా ఉంటుంది. మంచి ఎత్తు మంచి ఫిజిక్ అందాల ఆరబోత విషయంలో ఎలాంటి అభ్యంతరాలు పెట్టదు. కానీ అదృష్టం కలిసిరాక హీరోయిన్ గా ఎదగలేకపోయింది. అయితేనేం ప్రస్తుతం బుల్లితెరపై సందడి చేస్తోంది. అంతేనా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు అందాలు ఆరబోస్తూ స్టైలిష్ ఫోటోలు షేర్ చేయడంలో ముందుంటుంది. ఆమె ఫోటోలకు నెటిజన్లు ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా ఆమె మరోసారి అందాలను నెట్టింట ఆరబోశారు. ప్రేక్షకాదరణ పొందిన పాపులర్ రియాలిటీ డాన్స్ షో 'ఢీ'కి లేడీ జడ్జీగా వ్యవహరిస్తున్న శ్రద్ధా అక్కడ కూడా తన క్లీవేజ్ లుక్స్ తో ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా ఆమె గోల్డ్ రంగు డ్రెస్ లో అదరగొట్టారు. సోఫాలో కూర్చొని తన ముందర అందాలను ఎరగా వేసి ఆమె ఇచ్చిన ఫోజులకు కుర్రాళ్లకు ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి. అంతేకాదు అదే డ్రెస్ లో కొన్ని బ్యాంక్ ఫోజులతోనూ టెంప్ట్ చేస్తోంది. బ్యాక్ డీప్ నెక్ తో ఉన్న ఈ డ్రెస్ లో శ్రద్ధా చాలా అందంగా కనిపిస్తోంది. ఆమె ఫోటోలకు ప్రస్తుతం లైకుల వర్షం కురుస్తోంది. వారెవ్వా ఏం అందం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సమ్మర్ హీట్ కంటే ఎక్కువ హీటెక్కిస్తోంది నీ అందం అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ అందాల విస్ఫోటన్ తట్టుకోవడం మా వల్ల కావడం లేదని కుర్రాళ్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా శ్రద్ధా దాస్ 'సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం' సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆ సినిమాలో ఆమె అందానికి అందరూ ఆకర్షితులయ్యారు. ఆ సినిమాలో ఆమె బోల్డ్ గా కనిపించగా అప్పటి నుంచి ఆమెకు బోల్డ్ ఛాన్స్ లే వచ్చాయి. ఆర్య2 డార్లింగ్ గుంటూరు టాకీస్ ఏక్ మినీ కథ వంటి సినిమాలతో ఆకట్టుకుంది.

## రజిని సినిమాలో ఈ స్టార్ హీరో విలన్.?



ప్రస్తుతం కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తో ఓ భారీ మల్టీ స్టారర్ లాంటి సినిమా "జైలర్" చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికి భారీ అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రం శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఇక ఈ సినిమా తర్వాత రజిని చేసే నెక్స్ట్ ప్రాజెక్ట్ పై అయితే సాలిడ్ బజ్ ఇప్పుడు ఉంది. మరి ఈ లైనప్ లో రజిని తన కెరీర్ 170వ సినిమాని అయితే దర్శకుడు టి జి జ్ఞానవవేలు తో ప్లాన్ చేస్తుండగా ఈ సినిమా పై ఇప్పుడు ఇంట్రెస్టింగ్ టాక్ వినిపిస్తుంది. మరి ఈ చిత్రంలో అయితే విలన్ గా ప్రముఖ స్టార్ హీరో విక్రమ్ ని అనుకుంటున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే ఈ అప్రోచ్ పై చియాన్ సున్నితంగానే వద్దని చెప్పాడట కానీ దర్శకుడు మాత్రం ఆ పాత్రకి విక్రమ్ అయితేనే న్యాయం చేయగలడు అని అనుకుంటున్నారట. దీనితో మళ్లీ విక్రమ్ తో ఈ సినిమా కోసం చర్చలు కొనసాగుతున్నట్టుగా తెలుస్తుంది. మరి ఈ క్రేజీ కాంబినేషన్ సెట్ అవుతుందో లేదో చూడాలి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989